సాక్షి 24|7

జనగామ

గురువారం 4-1-2018

పసుపు, కుంకుమలే ప్రతిరూపాలు

- భక్తుల కొంగుబంగారంగా సమ్మక్క, సారలమ్మ
- సంపెంగ వాగే..జంపన్నవాగు

- వివరాలు 9లో▸







హై పవర్

జిల్లాలో వ్యవసాయ కనెక్షన్ల వివరాలు

మొత్తం కనెక్షన్లు
2,63,369 లక్షలు

142/33 కేవీ సబ్‌స్టేషన్లు **7**	33/11 కేవీ సబ్‌స్టేషన్లు **70**
11 కేవీ ఫీడర్లు **274**	33 కేవీ ఫీడర్లు **33**

ప్రస్తుత యాసంగిలో
47,667
హెక్టార్లలో సాగు

24 గంటల విద్యుత్ సరఫరా సక్సెస్

- జనవరి 1న 50 లక్షల యూనిట్ల కరెంట్ వినియోగం
- నిరంతర విద్యుత్ వాడకంలో సరికొత్త రికార్డు
- ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతున్న పరిస్థితి
- ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపుపై రైతుల ఆందోళన

జనగామ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 24 గంటల విద్యుత్ సరఫరా జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితులు, ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో.. తెలియని కరెంట్‌తో సాగుకు క్రాప్ హాలిడే ప్రకటించిన రైతుల కళ్లలో ఇప్పుడు ఆనందం వెల్లివిరుస్తోంది. అయితే నిరంతర విద్యుత్ సరఫరాపై కొంతమందిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం పూట 12 గంటల పాటు కరెంట్ ఇస్తే సరిపోతుందని వారు

- మిగతా 2లో▸

కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి

- పని ఒక్కటే అయినప్పుడు వేతనాల్లో తేడాలెందుకు..?
- విద్యుత్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి
- యూనియన్ల మధ్య పోటీ మంచిది కాదు
- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

హన్మకొండ: దేశంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంటే.. రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతోందని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, ప్రపంచ కార్మిక నాయకుడు జి.సంజీవరెడ్డి అన్నారు. కాంట్రాక్ట్

- మిగతా 2లో▸

అదిరిందయ్యా చంద్రం





జనగామ జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి చందమామ కనువిందు చేశాడు. వెండి, బూడిద రంగుల్లో ఉన్న చంద్రుడిని ప్రజలు ఆసక్తికరంగా తిలకించారు. జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాన్ని తాకుతున్నట్లుగా కనిపించిన 'బ్లూ మూన్' చిత్రాన్ని 'సాక్షి' తన కెమెరాలో క్లిక్‌మనిపించింది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, జనగామ

కాంగ్రెస్ హయాంలోనే రిజర్వాయర్లు

- చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న టీఆర్‌ఎస్
- ఎన్నికల హామీలను నెరవేర్చాలి
- టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య

- 7లో▸



మాట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య

ఆర్టీసీ సేవలను విస్తరించాలి

- 10లో▸

రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయాలి

బచ్చన్నపేట: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొడవటూరు కమాన్ నుంచి సిద్దులగుట్ట ఆలయం వరకు రహదారి విస్తరణ పనులకు నిధులను మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరెడ్డితో కలిసి బుధవారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. మహాశివరాత్రి రోజున ఆలయంలో జరిగే ఉత్సవాలకు తెలంగాణ వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని వివరించారు. ఆలయానికి వెళ్లే రహదారి ఇరుకుగా ఉన్నందున భక్తులు ప్రమాదాల బారిన పడకుండా విస్తరణ పనులు చేపట్టేందుకు రూ.50లక్షల నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

యూడీఐఎస్‌ఈ ఎంట్రీ పూర్తి చేయాలి : డీఈఓ

జనగామ అర్బన్: పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల నమోదు కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యూడీఐఎస్‌ఈ ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలని డీఈఓ ఎస్.యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూడీఐఎస్ ఎంట్రీ చేయని సీఆర్‌పీల క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో యూడీఐఎస్‌ఈ పరిశీలన బృందాలను ఏర్పాటు చేశామన్నారు. సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యూడీఐఎస్‌ఈలో విద్యార్థి వివరాలకు, ఆధార్‌కార్డు సంఖ్యకు తేడా వస్తుందని, ప్రీప్రైమరీ విద్యార్థుల వివరాలను సైతం యూడీఐఎస్‌ఈలో ఎంట్రీ చేయాలని సూచించారు. సమావేశంలో ఏపీఓ శ్రీధర్‌రెడ్డి, యూడీఐఎస్‌ఈ జిల్లా పరిశీలన బృందాలు, మిస్ కోఆరినేటర్లు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

పాము కాటుతో కాడెద్దు మృతి

తరిగొప్పుల: మండలంలోని అబ్దుల్‌నాగారంలో పాము కాటుతో కాడెద్దు మృతి చెందింది. బాధితుడు కావటి కనకయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి వ్యవసాయ బావి వద్ద కట్టేసిన కాడెద్దు బుధవారం ఉదయం వెళ్లేసరికి పాము కాటుకు గురై మృతి చెందిందని తెలిపారు. ఈ ఘటనలో రూ.50 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు చెప్పారు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని కోరారు. స్థానిక ఎంపీటీసీ అనితారాజేశ్వర్‌గౌడ్, సర్పంచ్ బైరగోని సరోజన బాధితుడిని పరామర్శించారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి

జనగామ అర్బన్: ఎస్సీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని, తెలంగాణ సీఎం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు మందకృష్ణ తదితరులపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీదేవసేనకు బుధవారం వారు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్రంపై ఒత్తిడి పెంచి వర్గీకరణ బిల్లుకు ఆమోదం పొందేలా చూడాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొయ్యడ భాస్కర్, నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'ఉద్యమాన్ని ఎవరూ ఆపలేరు'

టీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఉద్యమాన్ని అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, కేసులతో ఆపలేరని టీమాస్ జిల్లా చైర్మన్ వేణుగోపాల్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం సంఘం మండల అధ్యక్షుడు బక్కమారయ్య నేతృత్వంలో రిలే దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షల్లో నర్సయ్య, స్వామి, నరేష్, మధు, రాజు, పరుశరాములు, అనిల్, ప్రవీన్, సుమంత్, ఉదయ్‌కుమార్, పవన్, రాగల్ల ఉపేందర్, జోగు విజయ్, చందు, కుమార్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఆర్వో మాలతికి వినతిపత్రం అందజేశారు.

నేడు బాణాపురంలో స్వర్ణామృత ప్రాశన

జనగామ: జిల్లా కేంద్రంలోని బాణాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వర్ణామృత ప్రాశన పంపిణీ చేయడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి ఆశీస్సులతో జిమ్స్ ఆయుర్వేదం ఆధ్వర్యంలో ప్రతి పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృత ప్రాశన అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. బుధ వారం ఉదయం 7.340 గంటల నుంచి పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.

కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి

▶మొదటిపేజీ తరువాయి

నియామకాలు చట్టవిరుద్ధమని.. ఈ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగి చేసే పని ఒక్కటే అయినప్పుడు వేతనాల చెల్లింపులో తేడాలెందుకని ప్రశ్నించారు. హన్మకొండ సహకారనగర్‌లోని ఓ గార్డెన్‌లో బుధవా రం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూని యన్ 327 డైరీ ఆవిష్కరణ సభ జరిగింది. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విద్యుత్ ఉద్యోగులు ఈ సభకు తరలివచ్చారు. సభలో 2018 డైరీని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, క్యాలెండర్‌ను ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి, సింగిల్ పేజీ క్యాలెండర్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు, టేబుల్ క్యాలెండర్‌ను ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, బి.నర్సింగరావు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిలో మిగులులో ఉన్నామని చెప్పుకుంటున్నా.. దేశంలో చాలా మంది పేదలు, కార్మికుల ఇళ్లలో నేటికీ విద్యుత్ సౌకర్యం లేదన్నారు. విద్యుత్ కాంతులకు వారు దూరంగా ఉన్నారన్నారు. విద్యుత్ సంస్థలు నష్టాల్లో ఉంటే కార్మికులపై నెట్టడం, లాభాల్లో ఉంటే అధికారుల ఘనతగా చూపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పని చేసే కార్మికుడు రెండు పూటల తిండి తినాలన్నారు. లైన్‌లాస్‌కు అందరూ బాధ్యత వహించాలని.. విద్యుత్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. యూనియన్ల మధ్య పోరు మంచిది కాదని.. ఉద్యోగులు, కార్మికుల సమస్యలు మరిచి కార్మిక సంఘాలు వాటికవే పోటీ పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌మ్యాన్డ్ వర్కర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రక్షణాత్మక జాగ్రత్తలు తీసుకోవాలి : రఘుమారెడ్డి

విద్యుత్ కార్మికుల బాగోగుల గురించే తాము ఆలోచిస్తున్నామని ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యోగుల సంక్షేమానికి అనేక నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు. ఆర్టిజన్ ఉద్యోగులు ప్రమాదానికి గురై చనిపోతే రూ.20 లక్షల ఆర్థిక సాయం అందేలా విధాన నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. విద్యుత్ ఉద్యోగులు రక్షణాత్మక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజీ మార్కులు ఇవ్వనున్నట్లు చెప్పారు.

అంకిత భావంతో పనిచేయాలి : అన్నమనేని

డైరీ రాసే అలవాటును విద్యుత్ ఉద్యోగులు అలవాటు చేసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు సూచించారు. తద్వారా తామేమి చేస్తున్నామో తెలుసుకోగలుగుతామన్నారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు వస్తూనే ఉంటాయన్నారు. సీఎం కేసీఆర్ అడుగక ముందే అన్ని ఇస్తున్నారన్నారు. పీఆర్‌సీ ఇచ్చారని, 24 గంటలు విద్యుత్ సరఫరా చేసినందుకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చారన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నేరుగా జీతాలు ఇచ్చేలా ఆర్టిజన్ ఉద్యోగులుగా మార్పు చేశారన్నారు. ఈ క్రమంలో విద్యుత్ ఉద్యోగులు మరింత అంకిత భావంతో పనిచేయాలన్నారు. అన్‌మ్యాన్డ్ విద్యుత్ వర్కర్ల సమస్య పరిష్కారంపై ఆలోచిస్తున్నామన్నారు. త్వరలో 1,800 పోస్టుల నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హులైన అన్‌మ్యాన్డ్ వర్కర్లు ఈ నియామకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సంక్షేమమే లక్ష్యం : సుధాకర్‌రావు

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 పనిచేస్తుందని పునరుద్ధరణీయ ఇంధన వనరుల సంస్థ ఎండీ సుధాకర్‌రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన మూడు సంవత్సరాల తర్వాత వచ్చే పీఆర్‌సీ ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పునరుద్ధణీయ ఇంధన వనరుల సంస్థ ద్వారా ఉద్యోగులకు రాయితీపై సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు.

రెండు పే స్కేళ్లకు స్వస్తి పలకాలి : శ్రీధర్

విద్యుత్ సంస్థల్లో రెండు పే స్కేళ్ల విధానానికి స్వస్తి పలకాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ డిమాండ్ చేశారు. 12 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో నియామకాలు జరగకపోవడంతో అన్‌మ్యాన్డ్ వర్కర్లు ఈ విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. వీరికి కనీస వేతనాలను నేరుగా యాజమాన్యమే చెల్లించాలన్నారు. సభలో మాజీ ప్రభుత్వ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఈవీ.శ్రీనివాస్‌రావు, ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 సెక్రటరీ జనరల్ టి.బాలచంద్రప్రసాద్, టీఎస్ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 నాయకులు రామకృష్ణారావు, జి.ముత్తయ్య, భూపాల్‌రెడ్డి, అబ్దుల్ మాజిద్, కె.రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, శశికుమార్, సదయ్య, లక్ష్మణ్‌నాయక్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హై పవర్

▶మొదటిపేజీ తరువాయి

వాపోతున్నారు. ఇన్నాళ్లు ఆటోమేటిక్ స్టార్టర్లకు అలవాటు పడిన రైతులు వాటిని తొలగించే సమయం రావడంతో ఆందోళనకు గురవుతున్నారు. కాగా, ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా మొదలు పెట్టిన తొలి రోజునే జిల్లాలో సరికొత్త రికార్డు నమోదైంది.

ఒక్క రోజే 50 లక్షల యూనిట్ల నమోదు..

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి 24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించింది. ఇందు కోసం మూడురోజుల ముందుగానే ఫీడర్ల వారీగా జిల్లా ఎన్పీడీసీఎల్ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. అయితే విద్యుత్ అధికారులు కూడా ఊహించని విధంగా జిల్లాలో కరెంట్ వినియోగం నమోదుకావడం గమనార్హం. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు 25 లక్షల యూనిట్ల వాడకం జరుగగా, జనవరి 1 అర్ధరాత్రి వరకు రికార్డు స్థాయిలో 50 లక్షల యూనిట్లు నమోదు కావడం గమనార్హం. కాగా, ఎక్కడా సమస్య తలెత్తకుండా ఎన్పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో తిరుగుతూ పర్యవేక్షిస్తున్నారు.

సబ్‌స్టేషన్ల వారీగా సామర్థ్యం పెంపు

24 గంటల కరెంట్ సరఫరాతో జిల్లాలోని సబ్‌స్టేషన్ల వారీగా సామర్థ్యం పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఏడు 132/33 కేవీ సబ్‌స్టేషన్లు, 70–33/11 కేవీసబ్‌స్టేషన్ల నుంచి 274–11 కేవీ ఫీడర్లు, 33–33 కేవీ ఫీడర్ల ద్వారా నిరంత విద్యుత్ సరఫరా చేస్తున్నారు. వ్యవసాయంతో పాటు ఆయా విభాగాల్లోని



24 గంటల కరెంట్ సరఫరాపై సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్)

కేటగిరీల వారీగా 2,63,359 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 81 వేల వ్యవసాయం, 1.65 లక్షల గృహాలు, 1600 ఇండస్ట్రియల్, కేటగిరీ–2 (వ్యాపారం, ప్రభుత్వ కార్యాలయాలు), కేటగిరీ–6 (నీటి సరఫరా, వీధి దీపాలు) 10 వేలు, కేటగిరీ–7 (ఆలయాలు, పాఠశాలలు) 2 వేల కనెక్షన్లు ఉన్నాయి.

ఐదువేల ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు..

నిరంతర విద్యుత్ సరఫరా నేపథ్యంలో బావుల వద్ద ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని ఎన్పీడీసీఎల్ అధికారులు రైతులకు అవగాహన కలిగిస్తున్నారు. జిల్లాలో 80 వేలకు పైగా ఆటోమేటిక్ స్టార్టర్ల ద్వారా పంటలకు సాగు నీరందిస్తున్నారు. 24 గంటల కరెంట్‌తో ఆటోమేటిక్ స్టార్టర్లను వినియోగిస్తే మోటార్లు కాలిపోతాయని ప్రచారం చేస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు ఐదు వేల మంది స్వచ్ఛందంగా తమ స్టార్టర్లను తొలగించారు. 99 శాతం మంది రైతులు నేటికి స్పందించకపోవడంతో అధికారులే రంగంలోకి దిగుతున్నారు. కాగా, నిరం తరాయ విద్యుత్‌తో నష్టమే తప్ప మేలు ఉండదని పలువురు రైతులు వాపోతున్నారు.

ఈ యాసంగిలో 47,667 హెక్టార్లలో సాగు..

జిల్లాలో యాసంగి సీజన్‌లో 47,667 హెక్టార్లలో వరి, మక్క, తదితర అపరాల పంటలను సాగు చేస్తున్నారు. గోదావరి జలాలతో నిండిన చెరువులతో ప్రస్తుతం భూగర్భ జలాలు ఆశించిన మేర ఉన్నప్పటికీ, నిరంతరంగా వ్యవసాయ బోరు మోటార్లు నడుస్తుండడంతో రాబోయే రోజులు ఎలా ఉంటాయనే దానిపై రైతులు ఆందోళన గురవుతున్నారు.

12 గంటలు ఇస్తే సరిపోతుంది..



మాకు 24 గంటల కరెంట్ వద్దు. పగటి సమయంలో 12 గంటల పాటు నిరంతరాయంగా ఇస్తే చాలు. నేను మోటారు ఆఫ్ చేసినా.. అన్ని బోరు మోటార్లు నడుస్తూనే ఉన్నాయి. దీంతో నా బోరు నుంచి పక్క మోటార్లు జలాలను లాగేస్తున్నాయి. 24 గంటలు కొనసాగిస్తే భూగర్భ జలాలు అడుగంటిపోతాయి. బోర్లు గ్యాబ్ ఇస్తే పంటలకు సాగు నీరు అందకఎండిపోతాయి. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించాలి.

- కన్న కనకయ్య, బాంజీపేట (రఘునాథపల్లి)

సూక్ష్మంగా తనిఖీలు చేస్తున్నాం..



ప్రభుత్వం 24 గంటల కరెంట్ సరఫరా మొదలు పెటట్డంతో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం. డిసెంబర్ 28, 29, 30వ తేదీల్లో మరో సారి ట్రయల్‌రన్ నిర్వహించాం. బ్రేకర్లను సెట్ చేసుకున్నాం. ఎలాంటి అవాంతరాలు లేకుండా మూడు రోజులుగా కరెంట్ సరఫరా చేస్తున్నాం. ప్రతి రైతు ఆటోమేటిక్ స్టార్టర్‌ను తొలగించాలి. లేని పక్షంలో మోటార్లు కాలిపోయే ప్రమాదం ఉంది.

-రాంబాబు, డీఈ, ఎన్పీడీసీఎల్

చిట్ చీటింగ్‌కు చెక్

- ష్యూరిటీగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు
- బాధితులకు భరోసా
- ఉమ్మడి వరంగల్‌లో 116 రిజిస్టర్డ్ ప్రైవేట్ చిట్స్
- ఏడాదిలో 20 కోట్ల లావాదేవీలు
- రూ.3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందజేత

చిట్ చీటింగ్‌కు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. తక్కువ ధర పలికే స్థిరాస్తులను ష్యూరిటీగా పెడుతూ బోర్డు తిప్పేస్తున్న ప్రైవేట్ చిట్స్ కంపెనీలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కొత్త సంవత్సరంలో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. స్థిరాస్తులకు బదులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించాలని ఆదేశాల్లో పేర్కొంది. లో క్లాస్ నుంచి హై క్లాస్ వరకు ప్రతీ ఒక్కరు చిట్టీలు వేసి నిండా మునిగిన వారు ఉన్నారు. ఎవరికీ అన్యాయం జరుగకుండా వారి అవసరాల నిమిత్తం చిట్టీలను వినియోగించుకునేందుకు చిట్స్‌లో మోసాలకు తావుండకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

– కాజీపేట అర్బన్



చిట్స్ సహాయక కార్యాలయం

మోసాలకు పాల్పడేది ఇలా..

సాధారణంగా ప్రైవేట్ చిట్స్‌లో రిజిష్టర్డ్ గ్రూపులను ఏర్పాటు చేసినప్పుడు వంద శాతం నగదు పిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో అందించాలి. లేదా స్థిరాస్తి తనఖాకు గాను సుమారు 10 లక్షల చిట్టీలకు 15 లక్షల స్తిరాస్థులను మార్టిగేజ్ చేయాలి. స్థిరాస్తితోపాటు 50శాతం బ్యాంకు గ్యారంటీని కల్పించినప్పుడు సహాయ చిట్స్ రిజిస్ట్రార్ రిజిస్టర్డ్ గ్రూపులకు అనుమతిని అందిస్తారు. దీనిని ఆసరా చేసుకుని నగదు పిక్స్‌డ్ డిపాజిట్ల బదులుగా తక్కువ ధర పలికే స్థిరాస్తులను అధిక ధర పలుకుతుందంటూ మార్టిగేజ్ చేసి ప్రైవేట్ చిట్స్ మోసాలకు పాల్పడుతున్నారు.

నిబంధనలు ఇలా..

నూతన చిట్ ఫండ్ కంపెనీ ఏర్పాటుకు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో గల రిజిస్టర్డ్ ఆఫ్ చిట్స్ కంపెనీ అనుమతి తప్పనిసరిగా పొందాలి. ఇందుకుగాను కంపెనీ ఏర్పాటు చేసే వారి పరస్పర అంగీకారంతో ఎంఓఏ (మెమొరాండం ఆఫ్ అసోసియేషన్)తో పెట్టుబడి వివరాలను చార్టర్డ్ అకౌంట్‌తో అందించి ఆర్టికల్ ఆఫ్ అసోసియేషన్ పొందాలి. పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, లీస్ డీడ్‌లను ఏర్పాటు చేసుకుని సహాయక చిట్స్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనుమతి పొందాలి. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా స్థిరాస్తికి బదులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించని చిట్స్ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన సహాయ చిట్స్ రిజిస్ట్రార్‌ను బాధ్యులు చేస్తున్నారు.

బాధితులకు భరోసా...

ప్రైవేట్ చిట్స్ కంపెనీల్లో చేరి మోసపోయిన బాధితులను ఆదుకునేందుకు గాను స్థిరాస్తులకు బదులుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లను అందించాలని ప్రభుత్వం మార్గదర్శకాలను ప్రవేశపెట్టింది.చిట్స్ కంపెనీలు బోర్డు తిప్పేసిన సమయంలో ఖాతాదారులకు తిరిగి నగదు చెల్లించేందుకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్థిరాస్తుల కంటే చాలా అనుకూలంగా ఉండనున్నాయి. స్థిరాస్తులను వేలం వేసినప్పుడు తక్కువ ధర రావడంతో బాధిత ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక నుంచి ఆ సమస్యకు పరిష్కారం దొరకనుంది.

116 చిట్స్ కంపెనీలతో 20 కోట్ల లావాదేవీలు

ఉమ్మడి వరంగల్‌లో ప్రస్తుతం గుర్తింపు పొందిన 116 ప్రైవేట్ చిట్స్ వాటి బ్రాంచ్‌లతో సుమారు 177 కొనసాగుతున్నాయి. ప్రతి నూతన చిట్టీకి సహాయక రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రూపుల ఏర్పాటుకు పీఎస్ఓ(ప్రీవియస్ సాంక్షన్డ్ ఆర్డర్) నంబర్‌ను అందిస్తారు.వీటిని రిజిస్టర్డ్ గ్రూపులుగా పరిగణిస్తారు. ప్రైవేట్ చిట్స్ కంపెనీలు ఏడాదిలో సుమారు 20 కోట్ల లావాదేవీలను జరిపాయి.

రూ.3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందించాం



జూలై 26, 2016 తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ల బదులుగా స్థిరాస్తులను మార్టిగేజ్ చేసిన 3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందించాం. ప్రభుత్వ ఆదేశాలను సారం త్వరలో స్థిరాస్తులను ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలోకి మారుస్తాం. ప్రైవేట్ చిట్స్‌లో చేరే ఖాతాధారులు రిజిస్టర్డ్ గ్రూపుల్లో చేరాలి. చిట్స్ కంపెనీలు బోర్డు తిప్పేసినప్పుడు తిరిగి సొమ్మును పొందే అవకాశం ఉంటుంది.

– సుజాత , చిట్స్ సహాయ రిజిస్ట్రార్

విభిన్న కోణాల్లో దర్యాప్తు

- వృద్ధ దంపతుల హత్య కేసుపై దృష్టి సారించిన సీపీ
- స్వయంగా రంగంలోకి..


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)

కాజీపేట: సోమిడిలో హత్యకు గురైన వృద్ధ దంపతుల కేసును ఛేధించడానికి పోలీసులు విభిన్న కోణాల్లో విచారణను వేగవంతం చేశారు. సీపీ సుధీర్‌బాబు స్వయంగా రంగంలోకి దిగి కేసును ఒక కొలిక్కి తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నారు. మంగళవారం రాత్రి సీపీ ఘట నా స్థలాన్ని పరిశీలించి నిందితులు హత్యకు ఉపయోగించిన మరణాయుధాలను స్వాధీనం చేసుకోవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. సీపీ నిందితులతో పీఎస్‌లో మాట్లాడగా ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఏర్పడిన తగాదాల వల్లనే చంపినట్లుగా ఒప్పుకున్నట్లు సమాచారం. ఏసీపీ సత్యనారయణ, డీసీపీ వెంకట్రామ్‌రెడ్డి, సీఐ అజయ్‌కుమార్‌లు మృతుల బంధుమిత్రులతో మాట్లాడి నింది తుల చరిత్రను పరిశీలిస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులకు వృద్ధ దంపతుల మనమడు చెప్పిన విషయాలు కరుడుగట్టిన నేరస్తుడిని మరిపించేలా ఉన్నాయని తెలుస్తోంది.

చివరి వేడుక అని చెప్పి..

డిసెంబర్ 31న రాత్రి రెండో కుమారుడి కొడుకు ఓ కేక్‌ను తీసుకెళ్లి వృద్ధ దంపతుల ఇంట్లో కట్ చేసి నానమ్మతో ఇది నీకు చివరి వేడ్కోలు అని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ మాటలను వృద్ధులు అంతగా పట్టించుకోకపోవడమే వారి ప్రాణాలకు ముప్పుగా మారిందని పట్టణంలో చర్చించుకుంటున్నారు. జనవరి 1వ తేదీ రాత్రి 7 గంటల సమయంలోనే మద్యం తీసుకెళ్లి ఎల్లయ్యకు తాగించి అదును చూసి నిందితులు తెగబడి వృద్ధురాలిని ఆరుబయట, ఇంట్లో మద్యం మత్తులో ఉన్న ఎల్లయ్యను కడతేర్చి ఏం జరగనట్లుగా బయటకు వెళ్లిపోయారు. మృతులకు ముగ్గురు కొడుకులు ఉండగా ఇద్దరిని వదిలేసి ఒక కొడుకు, మనవడిని పోలీసులు అదుపులో ఉంచుకుని నిజాలు రాబట్టుతున్నట్లు సమాచారం.

ప్రియుడితో కలిసి...

భర్తను హత్య చేసిన భార్య

- అరెస్ట్ చూపిన మహబూబాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి


నిందితుల అరెస్ట్ చూపుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

కురవి: ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను దారుణంగా హత్య చేసిన భార్యను, ప్రియుడిని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి బుధవారం మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ చూపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. కురవి మండలం బలపాల శివారు లింగ్యా తండాకు చెందిన బానోత్ రవికి ఇద్దరు భార్యలు సునీత, ప్రమీల ఉన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం ఇద్దరు భార్యలతోపాటు రవి హైదరాబాద్‌లోని షాపూర్‌నగర్‌కు వెళ్లారు. అక్కడ ఓ హోటల్‌లో ముగ్గురు పనిచేస్తూ జీవిస్తున్నారు. రవి తరచూ మద్యం సేవించి ఇద్దరు భార్యలతో గొడవ పడేవాడు. ఈ క్రమంలోనే అదే హోటల్‌లో మాస్టర్‌గా పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రం కటక్‌కు చెందిన సిరజ్ అలియాస్ అఖిల్‌తో పెద్ద భార్య సునీతకు పరిచయం ఏర్పడి అక్రమ సంబంధంగా మారింది. రవి మూడు నెలల క్రితం సిరజ్ సునీతతో ఫోన్‌లో సంభాషిస్తుండగా రవి గమనించి గొడవపడ్డాడు. సుమారు రెండు నెలల క్రితం తన కొడుకును తీసుకుని రవి బలపాల శివారు లింగ్యా తండాకు చేరుకున్నాడు. తర్వాత కొద్ది రోజులకు రవి భార్య సునీత తన తల్లిగారిల్లెన డోర్నకల్ మండలంలోని చిలుకోడు శివారు తండాకు వెళ్లింది. కొద్ది రోజులకు రవి పెద్దమనుషులను తీసుకుని చిలుకోడుకు వెళ్లి పంచాయతీ నిర్వహించుకుని భార్యను కాపురానికి తీసుకొచ్చాడు. ఈ నేపథ్యంలో సునీత సిరజ్‌లు పెళ్లి చేసుకోవాలని, పిల్లలతో కలసి ఎట్టైనా వెళ్లి బతకాలని నిర్ణయించుకున్నారు. రవి బతికి ఉంటే వీలుకాదని భావించి రవిని చంపాలని నిర్ణయించుకున్నారు. గత ఏడాది డిసెంబర్ 25న రాత్రి సునీత పథకం ప్రకారం రవికి ఫుల్‌గా మద్యం తాగించారు. రవి ఎప్పటిలాగే ఇంటి బయట రేకుల కింద నిద్రించాడు. సునీత పథకం ప్రకారం రోడ్డుకు కనబడకుండా రెండు వైపులా చద్దర్లు అడ్డంగా కట్టింది. తెల్లవారుజామున 2.30గంటల సమయంలో సిరజ్ కారులో లింగ్యా తండాకు చేరుకుని తండా బయట ఉన్న ఆలయం వద్ద వేచి ఉన్నాడు. వెంటనే సునీత సిరజ్‌కు ఫోన్‌చేసి ఇంటికి రమ్మని చెప్పింది. వెంటనే వచ్చిన సిరజ్ మంచంపై పడుకుని ఉన్న రవిపై చద్దరు వేసి సిరజ్ అతని గొంతు నుములగా, సునీత అతని కాళ్లను కదలకుండా గట్టిగా పట్టుకుంది. ఊపిరాడక విడిపించుకునే క్రమంలో రవి ముఖానికి చిన్నపాటి గాయాలయ్యాయి. రవి కేకలుగా వేయగా చుట్టు పక్కలవాళ్లు అడగ్గా ఏమీ లేదని సునీత తెలిపింది. రవిని చనిపోయాడని నిర్ధారించుకుని గుట్టుచప్పుడు కాకుండా తాను తెచ్చిన కారులో వెళ్లిపోయాడు. యథావిధిగా సునీత ఉదయం లేచి శవాన్ని పరిశీలించింది. రవి ముక్కువద్ద చిన్న గాయాలుండడంతో ఎవరైనా చూస్తే తనను కొడుతారని భావించి తండా నుంచి హైదరాబాద్‌కు వెళ్లినట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. బుధవారం బలపాల గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడి ద్వారా సిరజ్, సునీతలు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవడం జరిగిందని, వారి వద్ద నుంచి మూడు చద్దర్లు, రెండు సెల్ ఫోన్‌లు సీజ్ చేయడం జరిగిందని ఆయన వివరించారు. కురవి ఎస్సై నాగభూషణం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా మహబూబాబాద్ రూరల్ సీఐ ముత్తిలింగయ్య, డీఎస్పీ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో కేసును కొద్ది రోజుల్లోనే ఛేధించడం జరిగిందని తెలిపారు. వీరిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ములుగు రూరల్: లోకం చెరువులో పడి వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని మదనపల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లికి చెందిన అల్లునూరి సంపత్ (55) రోజువారి కూలీగా పని చేస్తూ జీవనం గడుతున్నాడు. రోజూలాగానే మంగళవారం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లాడు. సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వచ్చే సమయంలో లోకం చెరువులో బాతులు కనపడడంతో వాటి కోసం చెరువులో దిగి నీటిలో మునిగాడు. తోటి కూలీలు అదే దారి వెంబడి వస్తూ గట్టుపై సంపత్ చెప్పులను చూసి సందేహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులకు సమాచారం అందించారు. దీంతో గ్రామస్తులు వలలతో గాలింపు చేపట్టగా రాత్రి 10గంటల సమయంలో మృతదేహం దొరకడంతో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం మతుడి భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

గార్ల(డోర్నకల్): రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంకు చెందిన పోట్ల కోటేశ్వరరావు ఖమ్మం రైల్వేస్టేషన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు అనుకొని గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. గార్ల రైల్వేస్టేషన్ ఓటర్‌లో సిగ్నల్ ఇవ్వక పోవడంతో గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగింది. దీంతో కోటేశ్వరరావు రైలు దిగి సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ దిగువ లైన్ దాటుతున్న క్రమంలో దిగువ లైన్‌లో వస్తున్న రైలు ఢీకొట్టింది. దీంతో కోటేశ్వరరావుకు చేయి, కాలుకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన ప్రయాణికులు 108కు సమాచారం అందించారు. క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స జరిపించి, మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దొంగనోట్ల చెలామణిపై కూపీ లాగుతున్న పోలీసులు

వరంగల్ అర్బన్ జిల్లాకు మరోసారి..?

జనగామ: దొంగనోట్ల చెలామణి కేసులో జిల్లా పోలీసులు కూపీ లాగుతున్నారు. ముగ్గురు వ్యక్తులతో పాటు రెండు కార్లు, ప్రింటర్, స్కానర్, పేపర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వరంగల్ అర్బన్ జిల్లాలోని కొత్తూరుకు మరోసారి ఇక్కడి పోలీసులు వెళ్లినట్లు సమాచారం. కొత్తూరుకు సంబంధించిన వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకున్న ప్రింటర్, స్కానర్‌కు సంబంధించి పంచనామా చేసేందుకు వెళ్లారని విశ్వసనీయ వర్గాల సమాచారం. జనగామతో పాటు హుస్నాబాద్, హుజురాబాద్, వరంగల్ రూరల్ తదితర జిల్లాలకు ఈ ముఠాతో సంబంధం ఉన్నట్లుగా తెలిసింది. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్న పోలీసులు నేడు దొంగనోట్ల చెలామణి ముఠాను మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు అనుకుంటున్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	10 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు–	25 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు–	55 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు–	10 ఖాళీ ఉన్నాం

సేవలు

సహస్ర దీపాలంకరణ–240 ఖాళీఉన్నాయి
వసంతోత్సవం– 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
విజయమసూరి(పాతవి)	1780	1650
ఎంటీయూ1001 రకం	1550	1500
వ్యాపారస్థులు(పాతవి)	1238	1110
పల్లికాయ	4510	3900
కందులు	4019	2880
పెసర్లు	4552	2021
మినుములు	4950	4950
అలుచందలు(నల్లవి)	4960	4821
అలుచందలు(ఎర్రవి)	4545	4545
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5060	4750
మిర్చి(క్వింటాల్)		
తేజ	8550	5600
తాలు	4000	1300

పాడి-పంట

మునగ సాగు.. లాభాలు బాగు



మునగ తోటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి రమేష్



మునగచెట్టు

- అన్ని కాలాల్లో సాగుకు అనుకూలం
- నీటి ఎద్దడి తట్టుకుంటుంది.. పోషకాలు అపారం
- ఉద్యానశాఖ అధికారి దయ్యాల రమేష్

చెన్నారావుపేట(నర్సంపేట): సాంబర్‌లో మునగ కనిపిస్తే చాలు పోటి పడి వేసుకుంటారు..మునగ పచ్చడి, కూర, మునగ ఆకుతో కూడా పచ్చడి చేసుకుంటా రు. మునగ ఆరోగ్యానికి అన్ని విధాలుగా మేలు చేస్తుంది..కాబట్టి మునగ కాయలను ఇష్టపడని వారు ఉండరు.. అందుకే మునగకు అన్ని సమయాల్లో మంచి డిమాండ్ ఉంది.సాగు చేసుకోవడానికి అన్ని కాలాల్లో సాగుకు అనుకూలమైనది. అవగాహనతో మునగను సాగు చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. గతంలో బహువార్షిక మొక్కగా మునగను పెరటిలో పెంచేవారు. ప్రస్తుతం ఏకవార్షిక రకాలు అందుబాటులోకి రావడంతో రైతులు ఈ పంటను పండించడానికి ఉత్సాహం చూపుతున్నారు. మునగ పంట సాగు, సస్యరక్షణ చర్యలు చేపడితే ఆర్థికంగా లాభాలు పొందవచ్చని పాలకుర్తి ఉద్యానశాఖ అధికారి రమేష్ (9908696678) పలు సూచనలు చేశారు.

మునగలో మాంస కృత్తులు, ఖనిజ లవణాలు, బాస్వరం, ఐరన్, కాల్షియం, విటమిన్–సీ, విటమిన్–ఏతో పాటు ఔషద గుణాలున్నాయి. గింజలను ఎండబెట్టిన తర్వాత వాటి నుంచి నూనె తీస్తారు. దీన్ని బెన్ అయిల్ అంటారు. దీన్ని యంత్రాలలో లుబ్రికెంట్‌గా వినియోగిస్తారు. మునగ అయిల్‌ను పర్‌ఫ్యూమ్ పరిశ్రమల్లోనూ వినియోగిస్తారు.

మొక్కల పెంపకం..

విత్తనం నాటి సాగు చేయడం సులువైన పద్ధతి. ఎకరానికి 250–300 గ్రాములు విత్తనాలు సరిపోతాయి. కిలోకి 2,600–2,700 విత్తనాలు వస్తాయి. మొక్కలు పెంచడానికి 5.9 అంగుళాలు పాలిథీన్ సంచిలో ఎర్రమంటి, పశువుల ఎరువు, ఇసుక 2:1:1 నిష్పత్తిలో నింపి నీరుపోయాలి. ఆరిన తర్వాత ఒక్కో సంచిలో ఒక్కో విత్తనం చొప్పున 2సెం. మీ లోతులో నాటాలి. పాలిథిన్ సంచికి కింది భాగంలో నీరు బయటకు పోవడానికి 6–8 రంధ్రాలు చేయాలి.ప్రతి రోజు సంచులకు నీరు పోయాలి. విత్తనాలు సేకరించిన 2–3 నెలల్లోపే విత్తాలి. ఆలస్యమ య్యే కొద్దీ మొక్క శాతం తగ్గుతుంది. మొక్కల ను సంచుల్లో 30–40 రోజుల పెంచిన తర్వాత నాటాలి.

నాటే విధానం

పొలాన్ని రెండు సార్లు దుక్కి దున్ని చదును చేసిన తర్వాత ఎకరానికి 10 టన్నుల పశువుల ఎరువు వేసి భూమిలో కలపాలి. పొలంలో 2.5, 2.5 లేదా 3.2 మీటర్ల దూరంలో 45, 45 ఘనపు సెం. మీ గుంతలు తీయాలి. ఎకరానికి 640–670 మొక్కలు వాడవచ్చు. 3.2 మీటర్ల దూరంలో మొక్కలు నాటితే అంతర సేద్యం చేయడానికి అనుకూలంగా ఉంటుంది. సంచుల్లో పెంచి నాటడం వీలు కానప్పుడు పొలంలో తవ్విన గుంతల్లో గుంతకు 2 గింజల చొప్పున 2 సెం. మీ లోతులో నాటి నీరు పెట్టాలి. మొక్కలు మొలచిన తర్వాత 30 రోజులకు



మునగ కాయలు

ధృడంగా ఉన్న మొక్కకు ఉంచి రెండో దాన్ని తీసివేయాలి. నీటి పారుదల కింద ఏ కాలమైనా మునగ సాగు చేయొచ్చు.

అనుకూలమైన నేలలు



ఉద్యానశాఖ అధికారి రమేష్

నీరు ఇంకే స్వభావం గల అన్ని రకాల నేలలు అనుకూలంగా ఉంటాయి. అధిక సేంద్రియ పదార్థం ఉన్న ఇసుక నేలలు శ్రేష్టం. ఉదజని సూచిక 6–7.5 మధ్యన ఉంటే మంచిది. పీకేఎం–1 రకం ఉదజని సూచిక 8.5 ఉన్న చౌడు నేలల్లో కూడా మంచి దిగుబడి వస్తుంది.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

గుంటూరు / వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.3°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	మనసులో మాట
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్–2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్



నిరంతరం వెలుగులే...



జనగామ: జిల్లా కేంద్రంలోని ఎస్ ఎంఆర్ గార్డెన్ ఏరియాలో వీధి విద్యుత్ దీపాలు (లైట్లు) నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. దీంతో మునిసిపల్ కరెంటు బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9705346396

న్యూస్ బాక్స్

మాల మహాసభ అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

జనగామ అర్బన్: జిల్లా మాల మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి కుమారస్వామి తెలిపారు. జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తుంగ సతీష్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షుడిగా ఎండబట్ల అశోక్, ప్రధాన కార్యదర్శిగా మేకల గిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. మాలలు సామాజిక, రాజకీయ, ఆర్థికంగా అభివృద్ధి పదేవిధంగా జిల్లా కమిటీ కృషి చేయాలని కోరారు. మహాసభ లీగల్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి, సుధాకర్, నర్సింహులు, నవీన్, ప్రవీణ్, శ్రవణ్, ప్రేమ్ పాల్గొన్నారు.

విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నర్మెట: ఉపాధ్యాయులు, సిబ్బంది విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఏటీడబ్ల్యూఓ ధరావత్ నారాయణ అన్నారు. స్థానిక బాలికల గిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆయన విద్యార్థుల నుంచి పలువిషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. టెన్త్‌లో 9.8 పైన జీపీఏ సాధిస్తే వ్యక్తిగత నగదు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పరిశుభ్రమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు.

అసంపూర్తిగా మరుగుదొడ్లు

- నిధులు మంజూరైనా వినియోగించని వైనం
- ప్రధాన చౌరస్తాలో నిరుపయోగంగా నిర్మాణాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నిర్మించి వదిలేసిన మరుగుదొడ్లు

తరిగొప్పుల: దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడు అన్నట్టుగా ఉంది మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికుల పరిస్థితి. స్వచ్ఛభారత్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల నిధులు వెచ్చిస్తున్నా వాటిని వినియోగించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారు. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ఉండాలని ఉన్నతాధికారులు ఇంటింటా తిరిగి అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారు. అలాంటిది మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో మరుగుదొడ్ల కోసం జెడ్పీ నిధుల కింద రూ.2.5 లక్షల నిధులు విడుదల చేసి ఏళ్లు గడుస్తున్నా మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా మిగిలింది. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని 9 గ్రామాల ప్రజలు జనగాం, వరంగల్, హుస్నాబాద్, చేర్యాల వెళ్లాలంటే మండల కేంద్రానికి వచ్చి వెళ్లాల్సిందే. అలాగే మండలంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారాంతపు సంతకు కూరగాయలు అమ్మేవారు, కొనుగులు చేసే వారు కాకుండా నిత్యావసర సరుకుల కోసం వచ్చే వారు వందల సంఖ్యలో ఉంటారు. ప్రధాన చౌరస్తాలో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు, హమాలీ కూలీలు, ప్రక్కనే ఉన్న కుడిగుంట ప్రదేశంలో బహిరంగ విసర్జన చేస్తున్నారు. మరుగుదొడ్లు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిందని ప్రజలు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందిని అధికారులు గ్రహించి అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

అవస్థలు పడుతున్నాం



ప్రతి మంగళవారం మండల కేంద్రంలోని సంతలో కూరగాయలు అమ్మడానికి వస్తుంటాం. ఉదయం 10 గంటలకు వస్తే సాయంత్రం 7 గంటల వరకు ఇక్కడే ఉంటాము. మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నాం. కూరగాయలు అమ్మేందుకు అడ్డా చార్జీలు మాత్రం వసూలు చేస్తారు. – మామిడాల గట్టేశం, వ్యాపారి

ఇంటి వెనకాలే మూత్రవిసర్జన



మండల కేంద్రంలో మరుగుదొడ్లు లేక మా ఇంటి వెనకాలలోని కుంటలోకి వచ్చి మూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమల బెడద ఎక్కువైంది. మా కూతురు డెంగీ బారిన పడి చనిపోయింది. – మామిడాల శ్రీనివాస్, తరిగొప్పుల

కాంగ్రెస్‌తోనే దళితులకు న్యాయం

- పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల

జనగామ: తెలంగాణ రాష్ట్రంలో దళితులకు కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందని మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పది మండలాల ఎస్సీ సెల్ చైర్మన్లకు ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కడారి నాగేశ్వర్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ దేశంలో భూసంస్కరణల చట్టం తేవడంతో పాటు దళితులకు భూ పంపిణీ చేసింది కాంగ్రెస్సే అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, ధర్మపురి శ్రీను, కరుణాకర్‌రెడ్డి, వేణుమాధవ్, మహ్మద్ అన్వర్, మనోహర్, మేడశ్రీను, జగదీశ్‌చందర్‌రెడ్డి, మాసాంపల్లి లింగాజీ, చందన, విజయమేరి, సంపత్‌నాయక్, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సీ సెల్ మండల చైర్మన్లు వీరే...

మండల ఎస్సీ సెల్ చైర్మన్‌గా గుర్రం సిద్దిరాములు, బచ్చన్నపేట గర్జకుంట్ల జాన్, నర్మెట ఇమ్మడి మహేందర్, తరిగొప్పుల యాటెల్లి ప్రభాకర్, స్టేషన్‌ఘన్‌పూర్ చింతదేవదాసు, రఘునాథపల్లి గ్యార నాగరాజు, జఫర్‌గఢ్ సింగపురం అశోక్, చిల్పూరు దార మహేందర్, లింగాలఘనపురం గుగ్గిళ్ల నర్సయ్య, గుండాల మండల ఎస్సీ చైర్మెన్‌గా రాజారత్నం ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా గనెపాక మహేందర్, పల్లా బాలనర్సయ్య, ఇల్లందుల బాబు, అల్వాల ఎల్లయ్య, ఐలపాక శ్రీనివాస్, బొట్ల భాస్కర్, ముసిపట్ల వెంకటయ్య ఎన్నికైనట్లు చెప్పారు.

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి



నర్మెట: రఘునాథపల్లి నుంచి మచ్చుపహాడ్, నర్మెట, మద్దూర్ మీదుగా చేర్యాలకు బస్సు సౌకర్యం కల్పించాలి. ఈ దారిలో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – అంజయ్య, నర్మెట

కుక్కల బెడదను నివారించండి



నర్మెట: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కోతులు, కుక్కలు, పందుల బెడద విపరీతంగా ఉంది. దీంతో వాహనచోదకులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – ప్రజ్ఞాపురం మల్లేషం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఆటోలో ప్రసవం.. తల్లీ, బిడ్డ క్షేమం



శిశువును ఆస్పత్రిలోకి తీసుకెళ్తున్న వైద్య సిబ్బంది

జనగామ: పురిటి నొప్పులతో బాధపడుతూ.. ఓ నిండు గర్భిణి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఆశ వర్కర్ల సమయ స్ఫూర్తి.. ఆస్పత్రి సిబ్బంది స్పందించిన తీరుపై ప్రశంసల జల్లు కురుస్తుంది. లింగాలఘనపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన సుంచు సంధ్య రెండో కాన్పు కోసం ఆస్పత్రికి వచ్చేందుకు సిద్ధమయింది. ఇంతలోనే నొప్పులు అధికం కావడంతో భర్త భాష, అత్త, మామ బుచ్చమ్మ, మల్లమ్మ, ఆశాలు భాగ్యలక్ష్మి, విజయ, మంజులలు ఆటో తీసుకుని జనగామకు బయలు దేరారు. మార్గ మధ్యంలోకి రాగానే ప్రసూతి అయ్యే పరిస్థితి నెలకొనడంతో వేగంగా ఆస్పత్రి చేరుకున్నారు. నొప్పులతో బాధపడుతున్న మహిళలను ఆటోలో నుంచి ఆస్పత్రి లోనికి తీసుకు వెళ్లే పరిస్థితి లేక పోవడంతో అక్కడే కాన్పు చేశారు.ఆటోలో ఆ తల్లి.. పండండి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శిశువును ఇంటెన్సివ్ కేర్‌కు తరలించగా.. తల్లికి మెరుగైన వైద్య పరీక్షలు చేశారు. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉందని వైద్యులు చెప్పారు. మొదటి కాన్పు సమయంలో ఆపరేషన్ చేయగా.. రెండో సారి సుఖ ప్రసవం కావడంతో వైద్యులు మిరాకిల్‌గా పేర్కొంటున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ONE SITTING
■ One Sitting / Year wise. 10th/ Inter/ Degree/ P.G/ MBA/ MCA/ Diploma & B.Tech. Admission Last Date: 15-01-2018. Cont. Authorised Center. Students College, Wgl- 7731857190, HNK- 9246898595. [W-688273]

DISTANCE EDUCATION
■ Acharya Nagarjuna University Center for Distance Education. B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, M.S.W, MCA, MBA, JMC, IT, BLISc, MLISc. 9030577221, 9392919190. [M-20]

స్పెషల్ కంప్యూటర్ శిక్షణలు
■ PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్, మొ॥ 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-680995]

Real Estate

TO-LET
■ HNK, నక్కలగుట్ట, మయూరి కాంప్లెక్స్ (ఆగారెడ్డి కాంప్లెక్స్)లో 1st ఫ్లోర్‌లో 2 నార్త్ ఫేసింగ్ షట్టర్స్ ఆఫీసులకు, కమర్షియల్స్‌కు కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్ర: ఆగారెడ్డి- 9490380382. [W-688272]

HOUSE FOR SALE
■ HNK, కొత్తూర్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర 375 చ॥గ॥ల G+2 (2058x3 Sq.fts) N/F 40' & 15Ft Roads పక్కా వాస్తు గల బిల్డింగ్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 9885053560 [W-688309]

PLOT FOR SALE
■ గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో కుడా అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్ లోన్ సౌకర్యం. Shekar Reddy. 8106968963 [W-688311]

■ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లేఅవుట్ మడికొండ NH-168 రింగ్‌రోడ్‌ను ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్‌లోన్. M.R.Lingam- 9346387248. [W-688310]

Services

బ్యూటీషియన్, టైలరింగ్ ఉచిత శిక్షణ
■ బ్యూటీషియన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబడును. వయస్సు: 45సం॥లోపు. మహిళలకు మాత్రమే. 60 రోజుల శిక్షణ. సంప్ర: 8297263586, 7981498911. [W-688312]

CIBIL SERVICES
■ CIBILకి సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-680991]

GOLD FINANCE
■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358. [B-6126]

SIRI ASSOCIATE
■ పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్ ఇప్పించబడును. PAN కార్డ్ & IT రిటర్న్ చేయించబడును & కుడా లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును & కొనబడును. 9666142226, 8886730301. [W-688263]

OLD AGE HOME
■ మీన్స్ వృద్ధుల సేవాసంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్యభోజనం, వసతి. అతితక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 9346129995, 9391039990. [H-684005]

SAREES
■ న్యూ ఇయర్, సంక్రాంతి స్పెషల్: కంచి పట్టు, బెనారస్, ఉప్పాడ, ఇక్కత్, కలకత్తా వర్క్స్, సూరత్ క్యాట్‌లాగ్స్, ఆల్ Fancy శారీస్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రేట్‌కి లభించును. సూరత్, కలకత్తా, బెనారస్, బొంబాయి డైరెక్ట్‌గా Purchase చేయబడును. ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు సంప్ర: Sec-bad: 7095930991, Hyd: 91210 17798. E/G ద్వారపూడి :7337530467. [HA-1788]

HEALTH CARE


SKIN & SEX SPECIALIST
■ అన్నిరకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర: డా॥ఎల్.కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA). S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీకాలనీ, హన్మకొండ. 9394337099. [W-680975]

Wanted

■ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో గవర్నమెంట్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకై యువతీ యువకులు కావలెను. సెల్: 7660998282, 7799669266. [W-680994]

■ ISO 1400I: 2015 సర్టిఫైడ్ గల రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వివరాలకు సంప్ర: 9492072491. [W-688269]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పని చేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం: 12,500. OTతో 18,000/- బోనస్ 2 వేలు. రూం+ బో॥ఫ్రీ. 9989405910 / 7799687165. [V-304]

■ మీ ఇంటివద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధుసాయి సర్వీసెస్. 7330007407. [H-695925]

■ ఇంటిపని, వంటపని, పిల్లలను చూసుకొనుటకు కుక్స్, పేషెంట్ కొరకు భార్యాభర్తలు & ఆడవాళ్ళు కావలెను. వసతి+భోజనం ఫ్రీ. జీ॥ 10,000/- - 18,000/-. Ph: 9030517771, 8185890206. [H-695289]

■ నో ఇన్వెస్ట్‌మెంట్, నో డోర్ టు డోర్ సేల్స్ పార్ట్/ఫుల్ టైం చేస్తూ హై ఇన్‌కమ్ ఎర్న్ చేసుకొనే అవకాశం. Qly: 10th to Any Degree, Age: 20+ ✆ 7842319593. [B-699566]

■ నర్సంపేట, తొర్రూరు, భూపాల్‌పల్లి, జనగాం మండలాల్లో పర్మినెంటుగా Job చేయుటకు యువతీ యువకులు కావలెను. అ: 10th ఇంటర్, డిగ్రీ P/F, A: 18-26 నోఫీ, రూం ఫ్రీ. 8500427978, 7680954625. [T-0890796]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రెడ్‌క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న డాక్టర్ విజయ్‌చందర్, పాలకవర్గ సభ్యులు


ఐఆర్‌సీఎస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌చందర్

- కలెక్టర్‌ను కలిసిన కొత్త కమిటీ
- పలువురి అభినందనలు

హన్మకొండ అర్బన్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం హన్మకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్ భవన్‌లో చైర్మన్ స్థానం కోసం నిర్వహించిన ఎన్నికలో డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, మన్నె నాగయ్య పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, వరంగల్ ఆర్డీఓ కుక్కల వెంకారెడ్డి ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు అనంతరం చైర్మన్‌గా విజయ్‌చందర్‌రెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు.

రవీందర్‌రావు మరణంతోనే ఎన్నికలు..
రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పనిచేసిన డాక్టర్ టి.రవీందర్‌రావు మరణంతో చైర్మన్ స్థానం కాళీ అయింది. ఇంతకాలం కాళీగా ఉన్న ఈ పోస్టుకు ఇటీవల ఆర్డీఓ నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్‌గా గెలిచిన విజయ్‌చందర్‌రెడ్డిని రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు, ఉద్యోగులు శాలువా, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

కలెక్టర్ అభినందనలు..
ఐఆర్‌సీఎస్‌కు నూతన చైర్మన్‌గా ఎన్నికైన విజయ్‌చందర్‌రెడ్డితో పాటు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రావు, పాలకమండలి సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి కాటాను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్ రెడ్డి, కోశాధికారి నాగయ్య, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, ఈవీ శ్రీనివాస్‌రావు, డాక్టర్ విజయలక్ష్మి, జయశ్రీ, పెద్ది వెంకటనారాయణ, హరిప్రసాద్, రవీందర్‌రావు, శివకుమార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యశర్మ


సుబ్రహ్మణ్యశర్మ

కేయూ క్యాంపస్: తెలంగాణలో ఎంసీఏ, ఎంబీఏలో ప్రవేశాలకుగానూ 2018-2019 విద్యాసంవత్సరంలో నిర్వహించబోయే ఐసెట్ -2018 నిర్వహణ బాధ్యతలను కేయూ కు అప్పగించారు. ఐసెట్ కన్వీనర్‌గా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ ఎం.సుబ్రహ్మణ్యశర్మను రాష్ట్ర ఉన్నత విద్యామండలి నియమించింది. కేయూ ఇప్పటికే ఆరు సంవత్సరాల పాటు వరుసగా ఐసెట్ నిర్వహణ చేస్తూ వస్తుంది. ఆరుసార్లు కూడా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ ఓంప్రకాశ్ కన్వీనర్‌గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ఐసెట్‌ను పకడ్బందీగా నిర్వహించారు. ఆయన కొన్నినెలల క్రితమే ఉద్యోగ విరమణ పొందారు. ఏడోసారి కూడా కేయూకే ఐసెట్ నిర్వహణ బాధ్యతలు దక్కాయి. హన్మకొండలోని వడ్డెపల్లికి చెందిన ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యశర్మ 37 సంవత్సరాలుగా బోధనా, పరిశోధనా అనుభవం కలిగి ఉండి కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల డీన్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్‌గా, మూడు సార్లు యూనివర్సిటీ బడ్జెట్ కమిటీ చైర్మన్‌గా ఉండి బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టే బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు. ఐసెట్ 2018ను సమర్ధవంతంగా నిర్వహించేందుకు తనవంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యశర్మ తెలిపారు.

ఆరుగురికి ఎస్సైలుగా పదోన్నతి


సీపీ సుధీర్‌బాబును కలిసిన పదోన్నతి పొందిన ఎస్సైలు

వరంగల్ క్రైం: వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్సైలుగా పనిచేస్తున్న ఆరుగురికి ఎస్సైలుగా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన వారిలో ఎస్.కుమారస్వామి, కె.ఎల్లయ్య, ఎం.మల్లారెడ్డి, ఎం.ఆరవిందచారి, బి.కవిరాజు, ఎ.కట్టమల్లు ఉన్నారు. పదోన్నతి పొందిన అధికారులు బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్రైమ్స్ అడిషన్ డీసీపీ అశోక్‌కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పుత్ర కామేష్టి యాగం పూర్తి


యాగంలో పాల్గొన్న దంపతులు


యాగం చేయిస్తున్న ఆచార్య సత్యవీర్ స్వామిజీ, పక్కన యోగా సిద్ధిరాములు

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్‌స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రం నాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔషధాలు మంచి ఫలితాలను ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నారు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. ఇతర వివరాలకు 9248828666లో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే రిజర్వాయర్లు

- చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న టీఆర్ఎస్
- టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల

నర్మెట:

మిట్టప్రాంతమైన జనగామ జిల్లాకు సాగు,తాగు నీరందించేందుకు రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టింది కాంగ్రెస్సేనని, కాకతీయుల అనంతరం ఆ దిశగా చర్యలు చేపట్టిన పార్టీ మనదేనని టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య అన్నారు. బుధవారం మండలానికి విచ్చేసిన ఆయనకు మండలంలోని హన్మంతాపూర్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా బొమ్మకూర్ రిజర్వాయర్ వద్దకు చేరుకున్నారు. అనంతరం రిజర్వాయర్ వద్ద జాంబవంతుడి విగ్రహానికి పూలమాల వేసి గోదావరి జలాలకు పూజలు నిర్వహిచారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లబొల్లి మాటల కేసీఆర్ మాటల గారడితో చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఇండోర్ నిర్మాణం కోసం హన్మంతాపూర్ క్రాంతి యువసేన గడిని శుభ్రం చేయగా ఆ స్థలాన్ని పరిశీంచిన ఆయన తనవంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. మండలకేంద్రానికి చేరుకున్న పొన్నాల అంబేడ్కర్, జయశంకర్, తెలంగాణ తల్లి, బాబు జగ్జీవన్‌రాంల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు గొళ్లపల్లి కుమారస్వామి, రమేష్, వేణుమాధవ్, . శ్రీనివాస్, క్రాంతికుమార్, గోవర్ధన్, సుజయ్ కుమార్, మురళి, అంజయ్య, మధు, అంజయ్య, సుధాకర్ ఉన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

తరిగొప్పుల: కేసీఆర్ ఇకనైనా కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి ఇచ్చిన హామీలను వెంటనే నెరవెర్చాలని లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెపుతారని తెలంగాణ పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. మండలకేంద్రానికి వచ్చి ప్రధాన కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సానాది పోషయ్య, ఎంపీటీసీ చిలివేరు సంపత్, ముడికె కుమార్ అధ్యక్షతన మండలంలోని సోలిపూర్ గ్రామ శివారులోని నల్ల పోచమ్మ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు పొన్నాల సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, మల్లయ్య, పోచయ్య, సంపత్ నాయక్, ఉప్పలయ్య, బాలనర్సు, యాదగిరి, శివకుమార్, లూకా, ప్రభాకర్, మురళి, రమేష్, కుమారస్వామి పాల్గొన్నారు.


బొమ్మకూర్ రిజర్వాయర్‌లో పూజలు చేస్తున్న పొన్నాల లక్ష్మయ్య

జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో సాయిఅశ్రిత్ ప్రతిభ



ప్రశంసపత్రం అందుకుంటున్న సాయిఅశ్రిత్

దేవరుప్పుల: 25వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్‌లో మండల కేంద్రానికి చెందిన బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థి ఈటూరి సాయిఅశ్రిత్ 'బీ' గ్రేడ్ సాధించింది. ఇటీవల జిల్లా, రాష్ట్ర స్థాయిలో బ్లెండ్ రోబో అనే అంశంపై ప్రదర్శన ఇచ్చిన అశ్రిత్ తెలంగాణ బృందం తరఫున గుజరాత్‌లోని అహ్మదాబాద్ సైన్స్ కాంగ్రెస్‌కు అరుదైన అవకాశం లభించింది. ఐతే దేశవ్యాప్తంగా 800 మంది విద్యార్థులు ఎగ్జిబిట్లు ప్రదర్శించగా ' ఎ' గ్రేడ్ కింద 25 ఎంపికయ్యారు. ఇందులో 'బీ' గ్రేడ్ కింద సాయిఅశ్రిత్ ఎంపిక కావడంపై డీఈఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి గౌసియా బేగం, ఎంఈఓ రవికుమార్, పాఠశాల కరస్పాండెంటు బ్రదర్ జేసురాజు, గైడ్ టీచర్ యాకుబ్‌పాషా, విద్యార్థి తల్లిదండ్రులు రమాదేవి, విజయ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

ఏరియా ఆస్పత్రిని పరిశీలించిన స్టేట్ కాయకల్ప బృందం


రికార్డులను పరిశీలిస్తున్న కాయకల్ప ప్రతినిధులు

జనగామ: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నిర్వహణపై స్టేట్ కాయకల్ప బృందం ప్రతినిధులు బుధవారం పరిశీలించారు. కాయకల్ప డిప్యూటీ కమిషనర్ డాక్టర్ జయరాంరెడ్డి, సీహెచ్ఐ, ఎన్‌హెచ్ఎం అధికారి డాక్టర్ కృష్ణ, ఇంటర్నేషనల్ ఎన్‌జీఓ ఆర్గనైజేషన్ ప్రతినిధి ప్రభాకర్‌వర్ధన్ బృందం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. వైద్యపరీక్షలు, ఆపరేషన్లు, శానిటేషన్, రికార్డుల మెయింటెనెన్స్‌తో పాటు ఆస్పత్రిలో నిర్వహణపై ఆరా తీశారు. చిన్న పిల్లల వార్డులో అందుతున్న సేవలపై కేర్‌టేకర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపరింటెండెంట్ జగదీష్, ఆర్ఎంఓ సుగుణాకర్‌రాజుతో కలిసి గంట పాటు సమీక్షించారు. దేశవ్యాప్తంగా స్వచ్ఛతతో పాటు మెరుగైన వైద్య సేవలందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రులకు కేంద్రం కాయకల్ప స్కీం ద్వారా అవార్డులను అందిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగానే పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు.

ఇష్టారాజ్యంగా విధులు

- డ్యూటీకి రాకుండా వచ్చినట్లుగా వాట్సప్ ఫొటో
- ఆకస్మిక తనిఖీతో బట్టబయలైన డాక్టర్ బాగోతం
- సహకరిస్తున్న సిబ్బందిపై డీఎంహెచ్ఓ ఆగ్రహం

లింగాలఘణపురం: ఆ డాక్టర్ ఏ ఒక్క రోజు రోగులను చూడడు..ఇష్టారాజ్యంగా ఆస్పత్రికి వచ్చిపోతుంటాడు..ఆయనను ప్రశ్నించే వారే లేరు. చెప్పినట్లు వినకపోతే సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడం ఆయన నైజం. అనేకసార్లు పత్రికల్లో వచ్చినా పట్టించుకోకపోవడంతో పాటు ఎవరు ఏం రాస్తే ఏమవుతుందని అవహేళన చేస్తూ ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నాడు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కరుణాకర్‌రాజు బాగోతం బుధవారం డీఎంహెచ్ఓ డాక్టర్ అన్నప్రసన్న ఆకస్మిక తనిఖీలో ఆయన బాగోతం బట్టబయలైంది. విధులకు రాకుండా వచ్చినట్లుగా విధుల్లో లేని స్టాఫ్‌నర్సులతో డీఎంహెచ్ఓకు వాట్సప్ ఫోటోలు పంపించి అడ్డంగా దొరికిపోయాడు. డీఎంహెచ్ఓ అన్నప్రసన్నకుమారి బుధవారం ఉదయం 10.50 నిమిషాలకు ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో డాక్టర్ లేడు. స్టాఫ్‌నర్సు హెప్సీ, ల్యాబ్‌టెక్నీషియన్ ఉమ, అటెండర్ శ్రీనివాస్ మాత్రమే విధుల్లో ఉన్నారు. అంతకు ముందే ఉదయం 9.29 నిమిషాలకు స్టాఫ్‌నర్సులు గంగాశివకుమారి, సునితలతో విధుల్లో ఉన్నట్లుగా డాక్టర్ కరుణాకర్‌రాజు డీఎంహెచ్‌ఓకు వాట్సప్ ఫోటోలు పంపించాడు. ఆసుపత్రికి వచ్చిన డీఎంహెచ్ఓకు డాక్టర్ కనిపించకపోవడంతో పాటు ఇద్దరు స్టాఫ్ నర్సులు విధుల్లో లేరు. ఇదేమిటంటూ డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్సు హెప్సీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకం చేసి ఉండడం, ఒక రోజు వచ్చి పది ఫొటోలు వేర్వేరుగా దిగుతూ వాట్సప్‌లో రోజు ఒక్కటి పంపిస్తున్న డాక్టర్ కరుణాకర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు సహకరిస్తున్న సిబ్బందిపై మండిపడ్డారు.


రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్ఓ అన్నప్రసన్న

ఉద్యోగం నుంచి తీసేస్తా: డీఎంహెచ్ఓ

ఏఆర్‌హెచ్ఎం స్కీంలో పని చేస్తున్న స్టాఫ్‌నర్సు హెప్సీ తీరుపై డీఎంహెచ్ఓ డాక్టర్ అన్నప్రసన్న మండిపడ్డారు. ఒకరికి బదులుగా మరొకరు ఎందుకు విధులు నిర్వహిస్తున్నారని ఉద్యోగం నుంచి తీసేస్తానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయుష డాక్టర్ విధులకు రాకుండా ఓపీ రిజిష్టర్‌లో రోగుల పేర్లు ఎవరు రాశారని ప్రశ్నించారు.

ఎంసీహెచ్ వివాదంపై కరుణ ఆగ్రహం

జనగామ: జిల్లా కేంద్రంలోని మాతాశిశు సంరక్షణ (ఎంసీహెచ్) ఆస్పత్రి వివాదంపై నాటి వైద్య విధానపరిషత్ కమిషనర్, ప్రస్తుత భూపరిపాలనా విభాగం డైరెక్టర్ వాకాటి కరుణ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆస్పత్రి సేవల విషయంలో ఇటీవల ప్రకటించిన తేదీతో పాటు శానిటేషన్ సిబ్బంది నిర్వాకంపై వరుస 'సాక్షి' కథనాలపై ఆమె స్పందించారు. సమన్వయంతో పని చేస్తూ ఎంసీహెచ్ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. వివాదాలకు వెళితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిల్లా విషయంలో ఆందోళన వద్దు

- జేఏసీ చైర్మన్ ఆరుట్ల దశమంతరెడ్డి


మాట్లాడుతున్న దశమంతరెడ్డి

జనగామ: జనగామ జిల్లా విషయంలోప్రజలు ఆందోళన చెందవద్దని జేఏసీ చైర్మన్ ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. పట్టణంలోని జూబ్లీ గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీలో భాగంగానే కలెక్టర్ శ్రీదేవసేన పెద్దపల్లికి వెళ్లడం జరిగిందన్నారు. కలెక్టర్‌ను బదిలీ చేసి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించడం వెనుక కొంత మంది సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కలెక్టర్ బదిలీ..జిల్లాకు ఎలాంటి సబంధం లేదన్నారు. బదిలీ విషయంలో ఎవరి కుట్రలు లేవన్నారు. ఒక వేళ జిల్లా తారుమారయ్యే పరిస్థితుల్లో జేఏసీ ఎంతటి త్యాగానికైనా సిద్ధపడుతుందని తేల్చి చెప్పారు. సమావేశంలో జేఏసీ నాయకులు డాక్టర్ రాజమౌళి, లక్ష్మీనారాయణ నాయక్, ఎ.సతీష్, కె.పర్శరాములు, టి.విజయ్, పద్మనాభరెడ్డి, యాదగిరి, వేణుగోపాల్‌రావు, సిద్ధూగౌడ్, శివరామ్, జి.కృష్ణ పాల్గొన్నారు.

వేలంలో 'సిండికేట్' మాయ

- అంగడి ఆదాయానికి గండి
- ప్రతి ఏటా ఇదే తంతు
- ప్రతి టెండర్‌దారుడికి రూ.50వేల నజరానా..?

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట అంగడి వేలంలో సిండికేట్ మాయాజాలంతో అంగడికి రావల్సిన ఆదాయానికి గండికొడుతున్నారు. ఇదంతా ప్రతి ఏటా వరంగల్ డీసీ కార్యాలయంలో ముందే జరుగుతున్న ఈ బాగోతంలో అందరి పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం హన్మకొండలోని డీసీ కార్యాలయంలో జరిగిన అంగడి వేలంలో ఇదే తంతు కొనసాగింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి అంగడిలో ప్రతి శుక్రవారం జరిగే పశువుల క్రయ,విక్రయాల్లో రహదారులు రాసే హక్కుకు ఏడాది పాటు పొందేందుకు వేలం నిర్వహించారు. ఈ పాటలో పాల్గొనేందుకు 35 మంది టెండర్ ఫారాలను తీసుకోగా అందులో కేవలం 8 మంది షెడ్యూల్ మాత్రమే దాఖలు చేయడంతో సిండికేట్‌గా అయ్యారనే దానికి బలం చేకూరుతుంది. రూ.10 లక్షలతో డీడీలు తీసిన టెండర్‌దారుడికి రూ.50 వేల నజరానా అందజేసినట్లు సమాచారం. దీంతో అంగడి ఆదాయానికి సుమారు రూ.20 లక్షలకు పైగా గండిపడినట్లు తెలుస్తోంది. గత ఏడాది రూ.42, లక్షల 53 వేలు రాగా ఈసారి రూ.50 లక్షల 45 వేలు మాత్రమే వచ్చింది. వేలం సిండికేట్‌లో ఆలయ కమిటీ నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులకు, చోటామోటా నాయకులకు ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై ఈఓ వెంకటేశ్వర్‌రావును ప్రశ్నించగా అంగడి వేలం పాట హన్మకొండలో డీసీ కార్యాలయం వద్ద అసిస్టెంట్ కమిషనర్ ముందే జరిగిందన్నారు. బయట జరిగిన వ్యవహారానికి తమకు సంబంధం లేదన్నారు.

కాసుల కోసం కక్కుర్తి

- పహాణీలో పేరు లేకున్న పట్టాకు యత్నించిన వీఆర్వో
- గమనించిన తహసీల్దార్

రఘునాథపల్లి: పహాణీలో అమ్మిన వ్యక్తి పేరు లేదు.. మోకాలో కూడా స్థలం లేదు.. ఆ భూమి వివాదంలో ఉంది. అయినా డబ్బులకు కక్కుర్తి పడిన ఓ వీఆర్వో ఓ వ్యక్తి పేరిట పట్టా చేసేందుకు రంగం సిద్ధం చేశాడు. సాదాబైనామాలో దరఖాస్తును సృష్టించి పేరు మార్చే ప్రయత్నం చేశాడు. అంతా సిద్ధం చేసి బుధవారం తహసీల్దార్ రవిచంద్రారెడ్డి బిజీగా ఉన్న సమయంలో సంతకం కోసం ఫైల్‌తో వెళ్లాడు. తహసీల్దార్ అది పూర్తిగా పరిశీలించడంతో వీఆర్వో బాగోతం బయటపడింది. సదరు వీఆర్వోపై ప్రజల ముందే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సర్వే నంబర్‌లో నిభూమిని గతంలో ఒకరికి పట్టా చేసి ఉండగా విస్తీర్ణం దిద్ది మరొకరికి పట్టా చేసేందుకు పత్రాలు సిద్ధం చేస్తుండడంతో చివరికి బాగోతం బయటపడింది. ఆయూష్ డాక్టర్ సీతులక్ష్మిపై ఆ శాఖ కోఆర్డినేటర్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధించడం ఒకటే కాదు.. ఉత్పాదక వ్యయాన్ని తగ్గించడం కూడా అత్యంత కీలకమైన అంశం. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతూనే ఉత్పాదక వ్యయాన్ని తగ్గించుకోవాలి. అప్పుడే సుస్థిర వ్యవసాయానికి బాటలు పడుతాయి. మరి ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పంటలకు ప్రధాన అవసరాలైన నీరు, ఎరువులను సమర్థవంతంగా అందించాల్సి ఉంటుంది. నీటి యాజమాన్యంలో సూక్ష్మ సేద్యం విప్లవాత్మక శకానికి నాంది పలికింది. డ్రిప్, మైక్రో స్ప్రింక్లర్లు, మైక్రో జెట్స్ ద్వారా సూక్ష్మ పద్ధతిలో నూటికి నూరుపాళ్లు నీటి పొదుపు చేయొచ్చు. సూక్ష్మసేద్యానికి కొద్దిపాటి మార్పులతో నీటిని, ఎరువులను సమపాళ్లలో అందించేందుకు కూడా ఉపయోగించవచ్చు. దీనినే ఫర్టిగేషన్ అంటారు. ఫర్టిగేషన్ అనేది ఎరువులను మొక్కలకు అందించే మంచి సామర్థ్యం గల పద్ధతి.

- చెన్నారావుపేట(నర్సంపేట)

ఫర్టిలైజర్, వెంచూరి ట్యాంకు గురించి వివరిస్తున్న ఉద్యానశాఖ అధికారిని సుహాసిని



సుస్థిర సాగుకు సుగమం

ఎరువులు, నీటిని సమపాళ్లలో అందించడమే ఫర్టిగేషన్

- సబ్సిడీపై అందిస్తున్న ప్రభుత్వం
- పలు సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారులు



రైతులకు మేలు

ఫర్టిగేషన్ పద్ధతి ద్వారా నీరు, ఎరువులను రెండింటిని మొక్కకు ఒకేసారి తగినంత సమపాళ్లలో అందించవచ్చు. దీని ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చు. సబ్సిడీలో రైతులకు ఫర్టిగేషన్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

- లింగాల సుహాసిని,
డివిజన్ ఉద్యానవనశాఖాధికారి

ప్రయోజనాలివే..

నీటి ద్వారా వేసిన ఎరువులు నేరుగా మొక్క వేర్లకు అందడం వల్ల మొక్కలు అధిక ఉత్పత్తిని ఇస్తాయి. నాణ్యత అధికంగా ఉంటుంది.

- ఎరువులను చిన్న చిన్న మోతాదులో ఎక్కువసార్లు ఇవ్వడం వల్ల మొక్కల పెరుగుదల రేటు అధికమవుతుంది. సమయం, కూలీల ఖర్చు ఆదా అవుతుంది.
- తగిన సమయంలో తక్కువ మోతాదులో ప్రతీసారి మొక్కల వేర్ల దగ్గర పోషకాలు అందించడం వలన ఎరువులు వినియోగ సామర్థ్యం పెరగడమే కాకుండా, వేసిన ఎరువుల భూమిలోపలి పొరలలోకి ఇంకి పోకుండా ఉంటాయి.
- ఎరువులు వేయడానికి సాధారణ పద్ధతి కంటే మూడో వంతు మాత్రమే ఖర్చు అవుతుంది.
- ఫర్టిగేషన్ వల్ల పంట దిగుబడి 25–30 శాతం పెరుగుతుంది. ఎరువుల వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉండటం వల్ల ఎరువులకు అయ్యే ఖర్చును 25–30 శాతం వరకు ఆదా చేయవచ్చు.
- ఈ పద్ధతి వలన మొక్కల వేర్లకు ఎలాంటి హాని జరగదు.
- అన్ని వాతావరణ పరిస్థితుల్లో, ఎగుడు దిగుడు నేలల్లో కూడా ఈ పద్ధతిని ఉపయోగించవచ్చును. వాతావరణ కాలుష్యం, నేల కాలుష్యాలను తగ్గించవచ్చు.
- ఎరువులను తాకుట, కలుపుట, కరిగించుటలో ఉండే ఇబ్బందుల నుంచి బయటపడొచ్చు.
- ఫర్టిగేషన్ పద్ధతి వల్ల ప్రజలకు, పక్క పొలంలో వేసిన పంటలకు రసాయనిక ఎరువుల తాకిడి ఉండదు.
- స్థూల, సూక్ష్మ ధాతువులను ఒకేసారి సాగునీటితో మొక్కలకు అందించవచ్చు.
- ఆమ్లగుణం కలిగిన ఎరువులను ఉపయోగించడం వల్ల డ్రిప్పర్లలో కరుగని ఎరువులు పేరుకుపోకుండా చేసి వాటిని శుభ్రపరుస్తాయి.

అనువైన పంటలు

పండ్ల మొక్కలు: ద్రాక్ష అరటి, దానిమ్మ, నిమ్మ, బత్తాయి. మామిడి, సీతాఫలం, సపోట, జామ, అనాస, బొప్పాయి, ఉసిరి, లిచ్చి, పుచ్చకాయ స్ట్రాబెర్రి.
కూరగాయలు: టమాట, మిరప, క్యాప్సికమ్, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ఉల్లి, బెండి, వంకాయ, సొరకాయ, బీరకాయ, బఠాణీ, పాలకూర.
పూలమొక్కలు: బంతి, చామంతి, మల్లె, రోజా, జర్బెరా, కార్నేషన్, అంతురియం, ధాలియం.
సుగంధద్రవ్య మొక్కలు: పసుపు, లవంగం, పుదీన.
వాణిజ్యపంటలు: కొబ్బరి, జీడిమామిడి, తేయాకు.
ఫారెస్ట్ మొక్కలు: టేకు, వెదురు
నూనె మొక్కలు: వేరుశనగ, ఆయిల్ ఫామ్, పొద్దుతిరుగుడు
అరటిలో ఫర్టిలేషన్ షెడ్యూల్ డ్రిప్ పద్ధతిలో ఎరువులను ఇవ్వడం వలన ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడమే కాకుండా 40–50 శాతం నీటి వినియోగం తగ్గుతుంది.

ఫర్టిగేషన్‌కు అనుకూలమైన ఎరువులు	ఎన్-పీ-కే (నైట్రోజన్-పాస్పరస్-పొటాషియం)
యూరియా	46–0–0
అమ్మోనియం నైట్రేట్	34–0–0
అమ్మోనియం సల్ఫేట్	21–0–0
కాల్షియం నైట్రేట్	16–0–0
మెగ్నీషియం నైట్రేట్	11–0–0
యూరియా అమ్మోనియం నైట్రేట్	32–0–0
పొటాషియం నైట్రేట్	13–0–46
మోనో అమ్మోనియం పాస్పేట్	12–61–0
పొటాషియం క్లోరైడ్	0–0–25
పొటాషియం సల్ఫేట్	0–0–50
పొటాషియం థయో సల్ఫేట్	0–0–25
మోనో పొటాషియం పాస్పేట్	0–52–34
పాస్పారిక్ ఆమ్లం	0–25–0
పాలీఫీడ్	19–19–19
పాలీఫీడ్	20–20–20
మల్టీ	13–0–45

మొక్క నాటిన తర్వాత	ఎరువులు	ఎకరానికి/కిలో
0–45 రోజులు	19–19–19	2.2 కిలోలు
	13–0–46	1.77 కిలోలు
	యూరియా	0.88 కిలోలు
91–135 రోజులు	0–52–34	0.88 కిలోలు
	13–0–46	2.66 కిలోలు
	యూరియా	1.11 కిలోలు
136–180 రోజులు	13–0–46	3.11 కిలోలు
	యూరియా	0.88 కిలోలు
181–226 రోజులు	13–0–46	3.11 కిలోలు
	యూరియా	2.22 కిలోలు
227–270 రోజులు	13–0–46	2.66 కిలోలు
271–300 రోజులు	13–0–46	2.66 కిలోలు

ఫర్టిగేషన్‌తో సాగు చేస్తున్న అరటితోట




సబ్సిడీ వివరాలు..

సబ్సిడీపై రైతులకు డ్రిప్ అందించడం జరుగుతుంది.. డ్రిప్‌తో పాటు ఫర్టిగేషన్ కూడా ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలు రూ. 14,744, బీసీలు రూ. 25,713, ఓసీలు(5 ఎకరాలకు పైగా ఉన్నవారు మాత్రమే)రూ.36,682 చెల్లించాల్సి ఉంది. కావాల్సిన వారు ఉద్యానశాఖ అధికారులను సంప్రదించొచ్చు.

కలుపకూడని ఎరువుల పట్టిక


- కాల్షియం నైట్రేట్‌ను అమ్మోనియం నైట్రేట్‌తో కలుపకూడదు
- కాల్షియం నైట్రేట్‌తో పొటాషియం సల్ఫేట్ కలుపకూడదు.
- కాల్షియం నైట్రేట్ అమ్మోనియం పాస్పేట్‌తో కలపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో ఐరన్/జింక్/కాపర్/ మాంగనీస్–సల్ఫేట్స్ కలుపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో మాంగనీస్ సల్ఫేట్ వ్యతిరేకం
- కాల్షియం నైట్రేట్‌తో పాస్పారిక్ ఆమ్లం సరికాదు
- అమ్మోనియం పాస్పేట్‌తో సల్ఫేట్ ఆఫ్ ఐరన్, జింక్ కాపర్, మాంగనీస్ కలుపొద్దు.
- అమ్మోనియం పాస్పేట్ తో మెగ్నిషియం సల్ఫేట్ కలుపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో మెగ్నిషియం సల్ఫేట్ వ్యతిరేకం.

ఫర్టిగేషన్‌తో సాగు చేస్తున్న పుచ్చ తోట



మేడారంలో వనదేవతల గద్దెల ప్రాంగణం(ఫైల్)





పసుపు,కుంకుమలే ప్రతిరూపాలు

మది నిండా భక్తి భావనలు.. సంప్రదాయ పూజలు, మహిమ గల తల్లులు..పులకరించే ప్రకృతి సోయగం..పరవశించే భక్త జన ప్రవాహం.. పొర్లు దండాల కోలాహలం..శివసత్తుల పూనకాలు.. పసుపు..కుంకుమలే అమ్మల ప్రతిరూపాలు.. ఇదండీ మేడారం ప్రత్యేకత.. కోరిన కోర్కెలు తీర్చే తల్లులను దర్శించుకునేందుకు రెండేళ్లకోసారి భక్త కోటి జనం తరలివచ్చే ఈ వేడుకలను చూసేందుకు ఒళ్లంతా కళ్లు చేసుకోవాల్సిందే. అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం వర్ధిల్లుతోంది. ప్రకృతి ఒడిలో వెలిసిన గ్రామం మేడారం. ఇక్కడ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న భక్తులకు సకల సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం. చిలుకలగుట్ట సమ్మక్క, కన్నెపల్లి సారలమ్మ, జంపన్నవాగు, జువ్విచెట్టు, పసుపు, కుంకుమల విశిష్టతపై మహాజాతర సందర్భంగా భక్తులకు 'సాక్షి' అందిస్తున్న ప్రత్యేక కథనం

- ఎస్ఎస్ తాడ్వాయి

- భక్తుల కొంగు బంగారం అమ్మవార్లు
- సంపెంగ వాగే జంపన్న వాగు
- పొంగిపొర్లుతున్న భక్తిభావం

కన్నెపల్లి సారలమ్మ..

సమ్మక్క కూతురు సారలమ్మ గుడి కన్నెపల్లిలో ఉంది. ఇది మేడారానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గ్రామస్తులు సారలమ్మను ఇంటి ఆడబిడ్డగా భావిస్తారు. సంతానం కోసం మహిళలు తడిబట్టలతో స్నానం చేసి గుడి ముందు వరం పడతారు. జాతర సమయంలో సారలమ్మను గద్దెపైకి తీసుకెళ్లేటప్పుడు వీరిని దాటుకుంటూ వెళ్తారు. ఇలా చేస్తే సంతాన భాగ్యంతోపాటు దుష్టశక్తుల నుంచి రక్షణ ఉంటుందని భక్తుల నమ్మకం.




సారలమ్మ గద్దె



సమ్మక్క గద్దె

చిలుకలగుట్ట సమ్మక్క..

ఈశాన్య దశలోని చిలుకలగుట్టపై సమ్మక్క తల్లి కొలువుదీరింది. మేడారాన్ని రాజధానిగా చేసుకుని పాలన సాగించిన పగిడిద్దరాజు భార్యే సమ్మక్క. కాకతీయ సేనలను గడగడలాడించిన ధీశాలి. ఆమెను ఎదుర్కోలేని సేనలు దొంగచాటున వెన్నులో బల్లెం దించాయి. దీంతో యుద్ధ రంగం నుంచి చిలుకలగుట్టపై వెళ్లిన సమ్మక్క అంతర్ధానమైంది. ఆ తర్వాత కుంకుమ భరిణె రూపంలో భక్తులకు రెండేళ్లకోసారి దర్శనమిస్తోంది. మేడారంలో సమ్మక్క గుడి ఉంది. పూజారులు తల్లి పూజా సామగ్రిని ఈ గుడిలో భద్రపరుస్తారు.



పగిడిద్దరాజు

సమ్మక్క భర్త పగిడిద్దరాజు కాకతీయ సేనలను ఎదురించిన ధీరుడు. ఆయన ఆలయం కొత్తగూడ మండలం పూనుగొండలో ఉంది. ఇది మేడారానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. సమ్మక్క గద్దెకు చేరడానికి ముందే పగిడిద్దరాజును ఇక్కడికి తీసుకొస్తారు. జువ్వి చెట్టుపై నాగుపాము రూపంలో దర్శనమిస్తాడని, ఎంత మంది భక్తులు వచ్చారో వీక్షిస్తుంటారని ప్రతీతి. సమ్మక్క గద్దె పక్కన ఉన్న జువ్వి చెట్టును ఎంతో మహిమగలదిగా భక్తులు చెప్పుకుంటారు. సంతాన భాగ్యం కోసం మహిళలు జువ్వి చెట్టుకు ముడుపులు కడతారు.

బండారి..

తల్లుల గద్దెలపై భక్తులు ఉంచిన పసుపు, కుంకుమలను బండారి అని పిలుస్తారు. భక్తులు తాము తెచ్చిన బండారిని గద్దెల వద్ద ఉంచి అక్కడ ఉన్న బండారిని తీసుకెళ్తారు. సమ్మక్క పసుపు, కుంకుమ ఉన్న భరిణె రూపంలో ఉండడంతో ఈ బండారిని అమ్మల ప్రతిరూపాలుగా భావిస్తారు.

సంపెంగవాగే జంపన్నవాగు..

సమ్మక్క కొడుకే జంపన్న. కాకతీయ సేనలతో జరిగిన యుద్ధంలో సంపెంగవాగు వద్ద జంపన్న వీర మరణం పొందారు. అప్పటి నుంచి దీనికి జంపన్నవాగు అని పేరు వచ్చింది. అమ్మల దర్శనానికి వచ్చిన భక్తులు ముందుగా ఇక్కడ పుణ్య స్నానాలు చేస్తారు. కన్నెపల్లి మేడారం మధ్యలో ఈ వాగుపై రెండు వంతెనలు నిర్మించారు. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే జాతర సందర్భంగా లక్నవరం సరస్సు నుంచి భక్తుల పుణ్య స్నానాల కోసం నీటిని విడుదల చేస్తారు.



మేడారంలోని జంపన్నవాగు

అమ్మల వద్దకు ఆనందంగా..

మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు బుధవారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. జంపన్నవాగు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద స్నానాలు చేశారు. అనంతరం అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీరసారె, ఎత్తు బెల్లం, కానుకలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఏడాదంతా తమకు శుభాలు కలగాలని మొక్కుకున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో పోలీసులు మేడారంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. వాహనాలను మేడారం లోపలికి రాకుండా బయటకు మళ్లించారు. సీఐ బలాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

- ఎస్ఎస్‌తాడ్వాయి



భక్తులతో కిక్కిరిసిన సమ్మక్క గద్దె



వనదేవతల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్న సీఐ బాలాజీ



అమ్మవారి బొట్టు పెడుతున్న సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య



యాటకు కల్లుసారా పోస్తున్న భక్తులు



మేడారంలో కొనుగోళ్ల సందడి

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండిపెండెంట్ బిషప్ ఇన్ ఇండియా అధ్యక్షుడు బిషప్ శాంతిసాగర్

మహబూబాబాద్ రూరల్: ప్రభువైన యేసుక్రీస్తు అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండిపెండెంట్ బిషప్ ఇన్ ఇండియా అధ్యక్షుడు బిషప్ శాంతిసాగర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట రోడ్‌లో గల యేసుశక్తి సహవాస దేవాలయంలో చర్చి బిషప్ డాక్టర్ ఎం.ఎడ్వర్డ్ అధ్యక్ష తన రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ సమావేశ కలయిక వేడుకను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా బిషప్ శాంతిసాగర్ మాట్లాడుతూ.. ఇండిపెండెంట్స్ బిషప్స్ ద్వారా క్రైస్తవ సంఘాల మనుగడ అభివృద్ధి చెందుతుందన్నారు. బిషప్ డాక్టర్ ఎం.ఎడ్వర్డ్, శీబారాణి, పాస్టర్ లివింగ్‌వాటర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారి పర్యటన వాయిదా

హన్మకొండ అర్బన్: రాష్ట్ర ఎన్నికల అధికారి నాగిరెడ్డి బుధ, గురు, శుక్ర వారాల్లో నిర్వహించాల్సిన జిల్లా పర్యటన వాయిదా పడినట్లు డీపీఓ మహమూది తెలిపారు. ఈమేరకు రాష్ట్ర పీఆర్ శాఖనుంచి సమాచారం వచ్చిందని పేర్కొన్నారు. కాగా గురువారం ఉమ్మడి వరంగల్ పరిధిలోని ఐదు జిల్లాల కలెక్టర్లు, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించాల్సి ఉంది. అయితే కలెక్టర్ల బదిలీలతో అర్బన్ కలెక్టర్ మినహా మిగతా జిల్లాలకు ఇన్‌చార్జి కలెక్టర్లు ఉన్నందున సమీక్ష వాయిదా వేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సమీక్షకు సంబంధించి ఇప్పటికే సమాచార సేకరణ, పుస్తకాల ముద్రణ వంటి కార్యక్రమాలు జిల్లా పంచాయతీ అధికారులు సిద్ధం చేసి ఉంచారు.

112 ఏళ్ల చరిత్రలో మొదటిసారి..

- కాజీపేట రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో టోర్నమెంట్స్ ప్రారంభం
- జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించిన డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లోని రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో 112 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారి ఇంటర్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ టోర్నమెంట్స్ ఓపెన్ టు ఆల్ డీఆర్ఎం ట్రోఫీ–18 పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్స్‌ను ప్రదీప్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి బిలియర్డ్స్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కాజీపేటలో ఆల్ ఇండియా రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ టోర్నమెంట్ జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ డీఆర్ఎం ట్రోఫీకి పలు రైల్వే డివిజన్ల నుంచి వచ్చిన కార్మికులు తమ ప్రతిభను కనబరచాలని అన్నారు. అనంతరం రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్ కె.యాదవరెడ్డి, ఏరియా ఆఫీసర్ పూర్ణచందర్‌రావు, స్టేషన్ మేనేజర్ పి.సుధాకర్, కాజీపేట సీఐ అజయ్, చీఫ్ క్రూ కంట్రోలర్ జోసెఫ్ కుమార్ మాట్లాడారు. టోర్నమెంట్‌లో క్యారమ్స్‌కు 140 జట్లు, స్నూకర్స్‌కు 80 జట్లు, బిలియర్డ్స్‌కు 60 జట్లు వచ్చాయని ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ సుదర్శన్ తెలిపారు. రైల్వే సీసీఎస్ డైరెక్టర్ పి.వేదప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ట్రెజరర్ ఎం.రాజయ్య, పి.రాజు, అనిల్, జానీ కార్మికులు పాల్గొన్నారు.

12 వరకు పోటీలు..

ఈనెల 12వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్స్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, చెన్నై, కర్ణాటక, ముంబై రాష్ట్రాల్లోని సికింద్రాబాద్, హైదరాబాద్, గుంతకల్, గుంటూరు, హుబ్లీ, పూణె, ముంబై, బుషావల్ రైల్వే డివిజన్ల నుంచి సుమారు 500 మంది రైల్వే క్రీడాకారులు కాజీపేటకు చేరుకున్నారు. ఈ టోర్నమెంట్స్‌లో క్యారమ్స్ సింగిల్స్, డబుల్స్, స్నూకర్స్, బిలియర్డ్స్ క్రీడలు నిర్వహిస్తున్నారు. టోర్నమెంట్స్‌లో పాల్గొనడానికి వచ్చిన రైల్వే కార్మికులకు రైల్వే కమ్యూనిటీ హాల్ భవనం, రైల్వేమజ్దూర్ యూనియన్ కార్యాలయం, రైల్వే ఎస్సీ, ఎస్టీ సంఘం కార్యాలయంలో బస ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా రైల్వే ఇన్‌స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ భవనాన్ని విద్యుత్ కాంతులతో సుందరీకరించారు.

ఖేల్

‘ఎస్సార్’లో క్రికెట్ పోటీలు ప్రారంభం

- క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణ
- త్వరలో నిధుల విడుదల
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జి.వివేక్


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వివేక్


మాట్లాడుతున్న వరదారెడ్డి

హసన్‌పర్తి: మండలంలోని అన్నాసాగర్‌లోని ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో సౌత్ ఇండియా కాలేజ్ స్థాయి చాంపియన్ టీ–20 క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి వివేక్ ముఖ్య అతిథిగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వం సలహాదారుడు గడ్డం వివేక్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓరుగల్లులో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలం సేకరించిన వెంటనే నిధులు విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు హెచ్‌సీఏ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 16ఏళ్లుగా ఎస్సార్ చాంపియన్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకరిస్తే జాతీయస్థాయి క్రికెట్ పోటీలు కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈసందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ గురురావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ప్రమోద్‌కుమార్, కో–ఆర్డినేటర్ శ్రీనివాస్, వరంగల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కళాశాల డీన్‌లు, కపలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేయూ జట్టు గెలుపు..

ఎస్సార్ కళాశాలలో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా క్రికెట్ చాంపియన్ టీ–20 పోటీల్లో తొలి రోజు కేయూ ఇంజనీరింగ్(వరంగల్) జట్టు సీఎంఆర్ఐటీ(హైదరాబాద్) జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎంఆర్ఐటీ జట్టు 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 135 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కేయూ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసి గెలుపొందింది. కేయూ జట్టులో జబాజ్ 49 బంతుల్లో 63 పరుగులు సాధించారు. మరో మ్యాచ్‌లో గీతం ఇంజనీరింగ్ కళాశాల(హైదరాబాద్) జట్టు ఎస్‌బీఐటీ(హైదరాబాద్) జట్టుపై గెలుపొందింది. మరో మ్యాచ్‌లో కేఎల్ఆర్ సీఈటీ(హైదరాబాద్) జట్టు వాగ్దేవి(వరంగల్) జట్టును ఓడించింది.

ఆర్టీసీ సేవలను విస్తరించాలి

- సమన్వయంతో జాతరను సక్సెస్ చేయాలి
- ఆర్ఎం సూర్యకిరణ్


ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్టీసీ అధికారులు


మాట్లాడుతున్న ఆర్ఎం సూర్యకిరణ్

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో రోడ్డు రవాణా సంస్థ సేవలను భక్తులకు విస్తరింపజేయాలని, సమన్వయంతో కలసి పనిచేయాలని ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ సూర్యకిరణ్ తెలిపారు. మేడారంలో బుధవారం ఆయన మాట్లాడుతూ జాతరను సవాల్‌గా తీసుకుని ఆర్టీసీలో పెద్ద, చిన్న భేదాభిప్రాయం లేకుండా సమష్టిగా కలిసి పని చేయాలన్నారు. జాతరలో ఆర్టీసీ తరుపున 11వేల మంది విధులు నిర్వర్తించనున్నట్లు తెలిపారు. జాతరలో ఆర్టీసీ సేవలపై ప్రత్యేక సమావేశానికి మేడారం వచ్చిన ఆర్టీసీ మూడు యూనియన్ల నాయకులు, సూపర్‌వైజర్లు, ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ డీపో మేనేజర్లతో కలిసి ఆర్ఎం సూర్యకిరణ్ జాతరలో సమర్థవంతంగా పని చేస్తామని అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. జాతరలో ఆర్టీసీ అధికారులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ భాస్కరన్ అన్నారు. ఎస్పీ మేడారం ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన సందర్భంగా గద్దెల వద్ద ఆర్టీసీ అధికారులు కలిసి మాట్లాడారు. జాతరలో పోలీసు ఆర్టీసీశాఖలు కలిసి పని చేస్తేనే జాతర సక్సెస్ అవుతుందన్నారు. జాతర విజయవంతం చేయడంలో పోలీసులు, ఆర్టీసీశాఖ సేవలే కీలకమని ఆయన పేర్కొన్నారు.

మేడారం ముచ్చట్లు

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు


అధికారుల సూచనలు చేస్తున్న ఎస్పీ

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో భక్తుల రద్దీ, ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసుశాఖ తరుపున ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ భాస్కరన్ అన్నారు. భక్తుల రక్షణ కోసం భద్రత చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామన్నారు. బుధవారం మేడారంలో ఆయన మాట్లాడారు. జాతరలో భక్తుల రద్దీని నియంత్రణకు నూతన టెక్నాలజీని వినియోగిస్తామన్నారు. జాతర పరిసరాల్లో 150పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాహనాల ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీగా పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

క్యాంపులో ఏర్పాట్ల పరిశీలన..

జాతరలో పోలీసు క్యాంపు ఏర్పాట్లను ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీతో కలిసి జిల్లా ఎస్పీ భాస్కరన్ పరిశీలించారు. జాతరలో సీసీ కెమెరాల మానిటరింగ్ కోసం పోలీసు క్యాంపులో ఏర్పాటు చేస్తున్న కంట్రోలర్ గదిని పరిశీలించారు. అనంతరం జాతరలో విధులు నిర్వర్తించే కానిస్టేబుళ్ల కోసం తడకలతో ఏర్పాటు చేస్తున్న గదులను ఆయన పరిశీలించారు. సిబ్బందికి కల్పించనున్న వసతుల ఏర్పాట్లను డీఎస్పీని అడిగి తెలుసుకున్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.


ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు


ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :

నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్ల పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.





నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.





వెండితెర



జనగామ
కృష్ణ కళామందిర్ : రాజా ది గ్రేట్
దేవి: ఎంసీఏ
స్వర్ణకళామందిర్ : హలో...

వైద్య సమాచారం

జనగామ: జనగామ ఏరియా ఆస్పత్రిలో నేడు డ్యూటీ డాక్టర్ మహేష్‌కుమార్ అందుబాటు లో ఉంటారని ఏరియా ఆ స్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ తెలిపారు.

మూలనపడిన ఎలక్ట్రానిక్ పరికరాలు



జనగామ: జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రి చిన్న పిల్లల ప్రత్యేక విభాగంలో బరువు కొలిచే యంత్రాలు మూలన పడేశారు. వేల రూపాయల విలువ చేసే పరికరాలను నిర్లక్ష్యం చేయడంతో ప్రజాధనం వృథా అవుతోంది.

కలెక్టర్ బదిలీ వెనుక కుట్రలు



మాట్లాడుతున్న కల్యాణ్‌రాజ్

జనగామ: జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన బదిలీ వెనక కుట్రలు జరుగుతున్నాయనే అనుమానం కలుగుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మునిగాల కల్యాణ్‌రాజ్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ కలెక్టర్‌ను బదిలీ చేయగా యాదాద్రి భువనగిరి కలెక్టర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వానికి అనుకూలంగా లేదనే సాకుతో బదిలీ చేసినట్లుగా భావించడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

‘పూలే’ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

- జిల్లాలో ఘనంగా 187వ జయంతి వేడుకలు

జనగామ అర్బన్: సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యను బోధించిన వేగుచుక్క సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ (టీజీపీఏ) జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి కుమారస్వామి అన్నారు. స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయి 187వ జయంతి వేడుకల సమావేశానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. అనంతరం సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వృత్తిలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తలవంచక దేశానికి ఎనలేని సేవలను చేశారని శ్లాఘించారు. అధ్యాపకులు, టీజీపీఏ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల ప్రసాద్, కార్యదర్శి వెంకటస్వామి కార్యవర్గ సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ధర్మకంచలోని బాలుర ఉన్నత పాఠశాలలో జయంతి వేడుకలను హెచ్‌ఎం ఎం. శ్రీనివాస్ నిర్వహించగా ముఖ్య అతిథిగా 13వ వార్డు కౌన్సిలర్ బొట్ల సుగుణ, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ ,ఐద్వా జిల్లా కార్యదర్శి అహల్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు. టీడీపీ అధ్యక్షులు సమ్మయ్య, కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ప్రాథమికోన్నత పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బైరిబాబు మాట్లాడుతూ సావిత్రిబాయి జయంతి వేడుకలను కేంద్ర ప్రభుత్వం జాతీయ మహిళ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు శ్రీనివాస్, రమేష్, నర్సింహులు, లలిత తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న టీజీపీఏ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, ప్రిన్సిపాల్ మంజుల



బచ్చన్నపేటలో...

టీమాస్ ఆధ్వర్యంలో: స్త్రీ అభ్యున్నతి కోసం దళిత మహిళ చదువుల కోసం దేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా మారి చదువులు నేర్పిన నిజమైన తల్లి సావిత్రిబాయి పూలే అని దళితరత్న డాక్టర్ రాజమౌళి అన్నారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ వేణుగోపాల్‌రావు, టీమాస్ జిల్లా నాయకులు ఇర్రి ఆహల్య, ఎం.కనకారెడ్డి, పి. ఉపేందర్, బి. చందూనాయక్, ధర్మనాయక్, పి.శంకర్ పాల్గొన్నారు.

బీసీటీపీఏ ఆధ్వర్యంలో: జిల్లా బీసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం బి.అర్జున్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఎలికట్టె యాదగిరి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన వీరనర్సయ్య అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నీల వేణు, జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్, మండల అధ్యక్షులు కె. కనకయ్య, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పరుశరాములు పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ, టీఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో టీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య చందునాయక్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ధర్మభిక్షం పాల్గొని మాట్లాడారు.

సావిత్రిబాయి పూలే కృషి మరువలేనిది

జనగామ అర్బన్: భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే విద్యారంగానికి చేసిన కృషి మరువలేదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మాధవి అన్నారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి కల్పనాదేవి అధ్యక్షత వహించారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, నర్సమ్మ, చంద్రశేఖర్‌రావు, నాగరాజు, నతానియేల్, నవీన్, మంజుల పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: తెలంగాణ రాష్ట్రంలో మహిళ హక్కులకై వారి సమస్యల సాధనకై టీ మాస్ నిరంతరం పోరాటం చేస్తుందని టీ మాస్ మండల నాయకుడు మహ్మద్ మహబూబ్ అన్నారు. బుధవారం ఆదర్శ పాఠశాలలో సావిత్రి బాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంధ్యారాణి, బాలకృష్ణ, భాగ్య, రాము, సేవాస్‌కుమార్, బాబు,పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికుల ఆందోళన

- విధుల్లోకి తీసుకోవాలని
  అధికారుల నిలదీత

జనగామ: చంపక్‌హిల్స్‌లోని మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్)లో పనిచేస్తున్న తమను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ శానిటేషన్ కార్మికులు బుధవారం ఏరియా ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కార్మికులు మంజుల, సంధ్య, అనురాధతో పాటు మరో 30 మంది ఎంసీహెచ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ను కలిశారు. స్వీపర్, కేర్ టేకర్, సెక్యూరిటీ విభాగంలో తమను తీసుకున్న తర్వాత తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన చేశారు. కలెక్టర్‌కు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న తర్వాతనే తమను విధుల్లోకి తీసుకున్నట్లు చెప్పారు. డబ్బులు ముట్టజెప్పి ఉద్యోగంలో చేరారని కొంతమంది ప్రచారం చేయడం బాధాకరమన్నారు. పూట గడవడమే కష్టంగా ఉన్న తమకు లంచాలు ఇచ్చేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. ఎంసీహెచ్‌లో రిక్రూట్ చేసిన శానిటేషన్ కార్మికులకు అన్యాయం చేయవద్దని వేడుకున్నారు. ఈ విషయమై సూపరింటెం డెంట్ జగదీష్ మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులకు సంబంధించి కొత్త కలెక్టర్ రాగానే మరో లెటర్ పంపించి విధుల్లోకి చేరేలా చూస్తామని చెప్పారు.

ఏరియా ఆస్పత్రిలో రోగుల ఇక్కట్లు

- వైద్యుల కోసం నిరీక్షించిన పేషెంట్లు
- పత్తాలేని వైద్యులు
- ఆస్పత్రిని ఆకస్మికంగా
  తనిఖీ చేసిన ఏసీపీ

జనగామ: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నిర్వహణపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓపీ సేవలు గాలికి వదిలేస్తుండడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఓపీ సేవలు ఉన్నప్పటికీ వైద్యులు లేకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో మహిళలు, పురుషులకు ఒకే క్యూలైన్ ద్వారా వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఓపీ విభాగం వద్ద నెట్టేసుకునే పరిస్థితి నెలకొనడంతో మహిళలు ప్రభుత్వ ఆస్పత్రికి రావాలంటేనే జంకుతున్నారు.



పురుషుల ఓపీ విభాగం వద్ద క్యూ కట్టిన రోగులు

బుధవారం ఏసీపీ బాపురెడ్డి ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలందించే విషయంలో వైద్యులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. మహిళా ఓపీ విభాగం నిత్యం పనిచేసే విధంగా చూడాలని రోగులు కోరుతున్నారు.

సంఘటితంగా పోరాటం చేయాలి

జనగామ: పద్మశాలీలు సంఘటితంగా ఉండి, హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని ఆ సంఘ జిల్లా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మార్త రమేష్, రాష్ట్ర అధ్యక్షుడు బైరు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాకేంద్రంలో పోపా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనాభాలో అధిక భాగం పద్మశాలీలు రాజకీయ సాధికారత దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుమ్మడవెల్లి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు నల్లా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, చిదంబరం, ఎన్.ఆంజనేయులు, యువజన సంఘం అధ్యక్షులు మోహనకృష్ణ భార్గవ, అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్ మల్లేశం పాల్గొన్నారు.

నాణ్యత లోపం ఎక్కడా లేదు

జనగామ: మండలంలోని ఎర్రగొల్లపహాడ్ అజ్మీరా తండా దారిలో నిర్మాణం చేస్తున్న శ్మశాన వాటికలో నాణ్యతా లోపం ఉందన్న ఆరోపణల్లో నిజం లేదని ఎంపీపీ బైరగోని యాదగిరిగౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు చేస్తుంటే కావాలని రాద్ధాంతం చేయడం పద్ధతి కాదన్నారు. ప్రమాణాలు ఎక్కడ పాటించలేదో నిరూపించాలని సవాల్ విసిరారు.

ఇంటర్వ్యూ



సత్యాంజనేయప్రసాద్
ఎంపీడీఓ, నర్మెట
అంశం : మరుగుదొడ్ల నిర్మాణాలు

నర్మెట:

ప్రశ్న: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంతవరకు పూర్తి చేయించారు?

జవాబు: నర్మెట, తరిగొప్పుల మండలాలకు మొత్తంగా 3522 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. మల్కపేట, కన్నెబోయినగూడెం, నర్సాపూర్, బొంతగట్టు నాగారం, అక్కరాజుపల్లి, పోతారం గ్రామాల్లో పూర్తి కాగా కొన్నింటికి అవార్డులు సైతం వచ్చాయి. 266 పనులు ప్రారంభం కాలేదు. మిగినవి పురోగతిలో ఉన్నాయి. నర్మెటకు 389 మంజూరు కాగా 48 పూర్తయ్యాయి.

ప్రశ్న: లబ్ధిదారులకు బిల్లులు సరిగా అందడంలేదని ఆరోపణలు వస్తున్నాయి?

జవాబు: అలాంటిదేమీ లేదు. మొత్తం రూ.48 లక్షలకు గాను రూ.6 లక్షల చెల్లింపులు చేశాం. పూర్తి చేసుకున్న వారికి ఒక్కొక్కరికి రూ. 12 వేలు చెల్లిస్తున్నాం.

ప్రశ్న: అన్ని గ్రామపంచాయతీల్లో పన్నుల వసూలు జరుగుతున్నదా?

జవాబు: 2016–17వ సంవత్సరానికి 100 శాతం పన్నులు వసూలు చేశాం 2017–18వ సంవత్సరపు పన్నులను సైతం వసూలు చేస్తున్నాం.

‘ఉమ్మెత్త’ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్టశరీర కుఢ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని ‘హైలస్’ అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని ‘వల్కలం’అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని ‘దవ్వ’ అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని ‘గ్లామెరూలస్’ అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను ‘యురేమియ’ అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే ‘హిమోడయాలసిస్’ అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో ‘స్కోపాలమైన్’ అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష-వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?

1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?

1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో 'భాషణం'లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన-కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన-పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో 'విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

4. విద్యా సాంకేతిక శాస్త్రం-సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య-శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు-బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘుత్తర, అతి లఘుత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఈడీ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? (టెట్-2014)
   1) శ్రవణం 2) భాషణం
   3) పఠనం 4) లేఖనం
2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? (టెట్-2012)
   1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
   3) అభ్యసనం 4) అనువర్తనాలు
3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? (టెట్-2012)
   1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
   3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి
4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? (టెట్-2011)
   1) తప్పులు సరిచూసుకోవాలి
   2) ఏకాగ్రతతో వినాలి
   3) వినాలి - రాయాలి 4) రాయాలి
5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని 'స్వభాంశం' అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? (టెట్-2011)
   1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
   3) కారకాంశం 4) లక్షణాంశం
6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృష్టిసారించాల్సిన ఒక అంశం ఏది? (టెట్-2012)
   1) క్షుణ్నంగా పఠనం చేయాలి
   2) కఠిన పదాలను పరిచయం చేయడం
   3) పాఠాలను బాహ్యంగా చదివించడం
   4) పాఠాలను మౌనంగా చదివించడం
7. 'ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి' అని చెప్పే వాదం ఏది? (టెట్-2012)
   1) బౌ-వౌ వాదం
   2) డింగ్‌డాంగ్ వాదం
   3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం
8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? (టెట్-2012)
   1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
   2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
   3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
   4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం
9. 'భాషకు మూలం కొన్ని ధాతువులే' అని ప్రతిపాదించినవారు?
   1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
   3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను 'మేథస్సు ప్రసరించే కాంతి'గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
   1) బెంజిమెన్ వార్ఫ్
   2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
   4) ప్రొఫెసర్ విట్నీ
2. భాషను 'బహుముఖ వ్యవస్థ'గా వర్ణించిన వారెవరు?
   1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
   3) విలియం జేమ్స్ 4) హాకెట్
3. 'ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష' అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
   1) లింగ్విస్టిక్ చేంజ్
   2) మోడరన్ లింగ్విస్టిక్స్
   3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
   4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్
4. 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది' అని తెలిపే భాషావాదం ఏది?
   1) యోహెహో వాదం
   2) డింగ్‌డాంగ్ వాదం
   3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం
5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
   1) భగవద్దత్త వాదం
   2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
   4) టట్‌టట్ వాదం
6. 'డింగ్‌డాంగ్ వాదానికి' మరో పేరు?
   1) పూహూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
   3) ప్రకంపనా వాదం
   4) సంపాదనా వాదం
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) డింగ్‌డాంగ్ వాదం - మాక్స్ ముల్లర్
   2) ధాతు వాదం - యాస్కాచార్యుడు
   3) స్వతస్సిద్ధ వాదం - లిబ్నిజ్
   4) పూహూ వాదం - కొండెకల్
8. 'మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది' అని పేర్కొన్న వారెవరు?
   1) మహాత్మాగాంధీ
   2) కొమర్రాజు లక్ష్మణరావు
   3) రవీంద్రనాథ్ ఠాగూర్
   4) గొడవర్తి సూర్యనారాయణ
9. 'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటిది' అని తెలిపిన వారెవరు?
   1) రైబర్న్
   2) వావిలాల గోపాలకృష్ణయ్య
   3) రవీంద్రనాథ్ ఠాగూర్
   4) గొడవర్తి సూర్యనారాయణ
10. మాతృభాషకు ఉన్న పేర్లు?
    1) ప్రాంతీయ భాష
    2) దేశీయ భాష - స్థానిక భాష
    3) ప్రథమ భాష - అధికార భాష
    4) పైవన్నీ
11. 'శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష' అని నిర్వచించినవారు?
    1) మహాత్మా గాంధీ
    2) వావిలాల గోపాలకృష్ణయ్య
    3) గొడవర్తి సూర్యనారాయణ
    4) రైబర్న్
12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
    1) 342 2) 345
    3) 343 4) 346
13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
    1) 1968 మార్చి 19
    2) 1966 మార్చి 19
    3) 1964 ఏప్రిల్ 10
    4) 1966 ఏప్రిల్ 1
14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
    1) అయ్యదేవర కాళేశ్వరరావు
    2) వావిలాల గోపాల కృష్ణయ్య
    3) వందేమాతరం రామచంద్రరావు
    4) నండూరి రామకృష్ణమాచార్యులు
15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
    1) ఆచార్య పి. యశోదారెడ్డి
    2) ఆచార్య సి. నారాయణరెడ్డి
    3) ఆచార్య నాయని కృష్ణకుమారి
    4) గజ్జెల మల్లారెడ్డి
16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
    1) డాక్టర్ ఎన్. గోపి
    2) బి.ఎస్. రాములు
    3) కాలువ మల్లయ్య
    4) దేవులపల్లి ప్రభాకరరావు
17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
    3) తమిళనాడు 4) కేరళ
18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
    1) హిందీ 2) ఉర్దూ
    3) మరాఠీ 4) కన్నడ
19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
    1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
    3) గుణ వివేచన 4) పైవన్నీ
20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
    1) హిందీ, ఉర్దూ
    2) తమిళం, కన్నడం
    3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
    4) పైవన్నీ
21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
    1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
    2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
    3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
    4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి








ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.


దారి కనుక్కోండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!



గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భిక్షాటన చేస్తున్న బాలలు

బాల్యం.. ఛిద్రం..

"మేమేమి చేశాము నేరం..! మాకెందుకీ శాపం..!!అంటూ పలువురు వీధిబాలలు బోరున విలపిస్తున్నారు. తమతోటి పిల్లలతో హాయిగా పాఠశాలలకు వెళ్లి చదువుకోవాల్సిన వయసులో వీధుల వెంట తిరుగుతూ భిక్షాటన చేస్తున్నారు. మరికొందరు ఖాళీ మద్యం సీసాలను సేకరిస్తూ పొట్టపోసుకుంటున్నారు. 5 నుంచి 14 ఏళ్ల వరకు పిల్లలందరికీ నిర్బంధ విద్యను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పకుంటున్న పాలకులు ఆచరణలో విఫలమవుతున్నారు. ఇందుకు జనగామ పట్టణంలోని పలు వాడల్లో తిరుగుతూ నిత్యం చిత్తు కాగితాలు, సీసాలు సేకరిస్తున్న బాలలే నిదర్శనంగా నిలుస్తారు.

-సాక్షి ఫొటోగ్రాఫర్, జనగామ



బస్టాండ్ చిన్నగేటు ఏరియాలో భిక్షాటన చేస్తున్న బాలికలు



వికలాంగుడితో భిక్షాటన చేస్తున్న దృశ్యం



అన్నం కోసం వీధుల్లో తిరుగుతున్న బాలుడు

భూ సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలి

- జాయింట్ కలెక్టర్ వనజాదేవి



వీఆర్ఓను మందలిస్తున్న జేసీ వనజాదేవి

స్టేషన్‌ఘన్‌పూర్: రైతులకు సంబంధించిన భూసమస్యలపై రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ వనజాదేవి అన్నారు. భూ ప్రక్షాళన రెండో విడత కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని ఛాగల్లులో జరిగిన గ్రామసభకు జేసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రైతుల దరఖాస్తులు, ఫిర్యాదులు, మొదటి విడత భూప్రక్షాళన సర్వేకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. భూప్రక్షాళన సర్వే రికార్డులు సరిగ్గా లేవని, నిర్లక్ష్యంగా పనిచేశారని వీఆర్ఓ రాజశేఖర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ సర్వే రికార్డులో పలు దోషాలున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులు సమయం ఇస్తున్నానని, గ్రామంలో దోషాలను గుర్తించి భూరికార్డులకు సంబంధించి ఏ సమస్యలు లేకుండా చేయాలని వీఆర్ఓను, తహసీల్దార్‌ను ఆదేశించారు. ఏమైనా సమస్యలుంటే రైతులతమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆర్డీఓ రమేష్, తహసీల్దార్ సంపత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ కె.హిమబిందు, వీఆర్ఓ రాజశేఖర్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి సత్యనారాయణ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్జి

జనగామ అర్బన్: విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలని జనగామ కోర్టు ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి ఊటూకూరి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పెంబర్తి ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. చిన్నప్పటి నుంచే తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని అందులో రాణించా లని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షు డు భిక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జున్‌కుమార్ పాల్గొన్నారు.

ఎల్లంల గ్రామాన్ని సందర్శించిన పురావస్తు శాఖాధికారులు

బౌద్ధ ఆనవాళ్ల పరిశీలన



ఎల్లంల గ్రామంలో ఇటుక కట్టడాన్ని పరిశీలిస్తున్న భానుమూర్తి, రెడ్డి రత్నాకర్‌రెడ్డి

జనగామ అర్బన్: మండలంలోని ఎల్లంల గ్రామాన్ని బుధవారం పురావస్తుశాఖాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల వెలుగుచూసిన రెండు మీటర్ల లోతులో ఉన్న ఇటుక నిర్మాణాన్ని పురావస్తుశాఖ అధికారి, ప్రాచీన కట్టడాల సంరక్షకుడు భానుమూర్తి పరిశీలించారు. క్రీస్తుపూర్వం 5వేల సంవత్సరాల నాటి ఆనవాళ్లతో పాటు క్రీస్తుశకము 6,7 శాతాబ్దాలకు సంబంధించిన ఆనవాళ్లు గుర్తించామన్నారు. పురావస్తుశాఖ సంచాలకులు ఎన్ ఆర్ విశాలక్ష్మి మౌఖిక ఆదేశాల మేరకు భానుమూర్తి గ్రామాన్ని సందర్శి ంచాడని చరిత్రపరిశోధకుడు ఆర్. రత్నాకర్ రెడ్డి తెలిపారు.

ప్రజల సహకారం వెలకట్టలేనిది

జనగామ డీసీపీ మల్లారెడ్డి



సీసీ కెమెరాను ప్రారంభిస్తున్న డీసీపీ మల్లారెడ్డి

నర్మెట: నేరాలు అరికట్టడంలో, శాంతిభద్రల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు అందించే సహకారం వెలకట్టలేనిదని జనగామ డీసీపీ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో ప్రజలు, పోలీసుల సహకారంతో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నేరాలను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర ముఖ్యమైందన్నారు. సీసీ కెమెరాలు నేర పరిశోధనలో పోలీసులకు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయన్నారు.అనంతరం డీసీపీ మల్లారెడ్డిని, ఎస్సై వడిచర్ల గోవర్ధన్‌ను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది రజిత, ఉపసర్పంచ్ రాములు, సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది రాజిరెడ్డి, నాయకులు మురళి, రామిని శివరాజ్ గుప్తా, రత్నాకర్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్‌గా రాజారపు ప్రతాప్



రాజారపు ప్రతాప్

న్యూశాయంపేట: రాష్ట్ర మైనారిటీ కమిషన్ వైస్‌చైర్మన్‌గా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పెద్దపెండ్యాలకు చెందిన రాజారపు ప్రతాప్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే మైనారిటీ కమిషన్‌లో సభ్యుడిగా వరంగల్‌కు చెందిన దళితరత్న బొమ్మల్ల కట్టయ్యను నియమించింది. వీరి పదవి కాలం మూడు సంవత్సరాలు ఉంటుందని జీఓలో పేర్కొంది. కాగా రాజారపు ప్రతాప్ జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా పనిచేశారు. 2012లో జరిగిన స్టేషన్‌ఘన్‌పూర్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం టీఆర్‌ఎస్‌లో చేరారు.

ప్రమాదకరంగా మూలమలుపు



దేవరుప్పుల: దేవరుప్పుల మండల కేంద్రం నుంచి పాలకుర్తికి వెళ్లే దారిలో ధర్మాపురం శివారు ఎనల వద్ద మూలమలుపు ప్రమాదకరంగా మారింది. పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోకి వచ్చే ఈ రహదారి వెంట కనీస మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. మూలమలుపుల వద్ద కంపచెట్లు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9989758015

'పూలే'ను స్ఫూర్తిగా తీసుకోవాలి



తొర్రూరు: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న కరస్పాండెంట్ నాగవాణి



గుండాల: పెద్దపడిశాలలో సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేస్తున్న నాయకులు



పెద్దవంగరలో..

తొర్రూరు: మహిళల హక్కుల సాధన కోసం, అన్ని వర్గాల ప్రజలను చైతన్యపర్చిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలేను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లవలసి ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, గౌతమి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నాగవాణి, టీ మాస్ జిల్లా నాయకుడు వై. వెంకటయ్య అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో బీజేపీ, టీ మాస్, గౌతమి డిగ్రీ కళాశాలల వారి ఆధ్వర్యంలో వేర్వేరుగా సావిత్రిభాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలోనే ప్రముఖ సంఘ సంస్కర్తలల్లో ఒకరిగా సావిత్రిభాయి పూలే ఎంతో పేరు ప్రఖ్యాతలను పొందారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె కుమార్, రంగు రాములు, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, టీమాస్ నాయకులు మేకల కుమార్, డొనక దర్గయ్య, బొల్లం మమత, జమ్ముల శ్రీను, కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, కుమార్, మురళి, లక్ష్మి, నారాయణ, శ్రీనివాస్, రంజిత్‌గౌడ్, సతీష్, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ మహిళ..

పెద్దవంగర: సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన సావిత్రిభాయి పూలే ఇప్పటి తరానికి ఆదర్శప్రాయురాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ సురేందర్ అన్నారు. బుధవారం మండలంలోని కొరిపల్లి గ్రామ ప్రాధమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు జె మాధవి, వి కల్పనలను విద్యార్థులు సన్మానించారు. పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండాలలో..

గుండాల: భారత మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే 186వ జయంతి వేడుకలను బుధవారం మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు గడ్డం వీరస్వామి, ప్రశాంత్, ప్రసాద్, యాకస్వామి, శివరామకృష్ణ, చందు, దుర్గయ్య, రవి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: బడుగు బలహీన వర్గాల మహిళలకు స్ఫూర్తిదాత సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బహుజన కులాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విశ్వసాయి జూనియర్ కళాశాలలో సావిత్రి పూలే చిత్ర పఠానికి పూల మాల వేసి వేడకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, ముస్కు శ్రీకాంత్, హరిష్, సురేష్; సందిప్, ప్రభాకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న పాలకులు



మాట్లాడుతున్న కల్యాణ్‌రాజ్

గుండాల: ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించాల్సిన ప్రజా ప్రతినిధులే అపహాస్యం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జనగామ జిల్లా అధ్యక్షుడు మునిగాల కల్యాణ్‌రాజ్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారులను గాడిలో పెడుతూ జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించిన కలెక్టర్ శ్రీదేవసేనను బదిలీ చేయడం రాజ్యాంగానికే విరుద్ధమన్నారు. భూ కబ్జాలను అరికడుతూ స్థానిక ఎమ్మెల్యే కబ్జాలను వెలికి తీసిన శ్రీదేవసేనను బదిలీ చేయించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. జిల్లాలను కుదిస్తున్నట్లు వార్తలు రావడంతో కలెక్టర్‌ను బదిలీ చేయడం నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ ద్రోహి అయిన పవన్ కళ్యాణ్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రి మంతనాలు జరపడం తెలంగాణ ఉద్యమకారులను అవమానించడమేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఇన్సూరెన్సు అమలుపై హర్షం

పాలకుర్తి: రాష్ట్రంలో 5,500 మంది జానపద కళాకారులకు ఉచిత ఇన్సూరెన్సు పాలసీని అమలు చేయడం హర్షణీయమని సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర సంపత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2న రాష్ట్రస్థాయి సమావేశంలో శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ చేతుల మీదుగా ఇన్సూరెన్సు పాలసీని అందించడం జరిగిందని తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

రామసముద్రాన్ని పరిరక్షించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

దేవరుప్పుల: కోలుకొండ శివారు రామసముద్రం చెరువు దురాక్రమణ దారులను తొలగించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రతినిధి గోల గంగారావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ అధికారి బైరు వీరాస్వామికి రామచంద్రాపురం పక్కనే గల చెరువును పరిరక్షించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం భూగర్భజలాలు పెరుగుదలకు పునరుద్ధరణ పనులు చేపడుతుంటే కొందరు అక్రమణదారులు చెరువు చివరి శిఖంలో వ్యవసాయ సాగు పనుల పేరిట పట్టాలు చేయించుకున్నారని ఆరోపించారు. ఈ చెరువులో అక్రమంగా పంటసాగు చేస్తున్న చింతకింద కృష్ణమూర్తి తమపై బెదిరింపుచర్యలకు పాల్పడుతున్నందున విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎస్సై గడ్డం నరేందర్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

పాలకుర్తి వాసవీ క్లబ్‌కు జాతీయ అవార్డు



అవార్డుతో క్లబ్ అధ్యక్షుడు జగదీష్

పాలకుర్తి టౌన్: ఇటీవల కోయంబత్తూరులో జరిగిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశంలో పాలకుర్తి వాసవీ క్లబ్ అందించిన సేవా కార్యక్రమాలను గుర్తించి జాతీయ స్థాయి అవార్డును ప్రధానం చేశారని క్లబ్ అధ్యక్షుడు చీదర జగదీష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆదికేశవులు చేతుల మీదుగా ఆవార్డును అంకున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ కార్యదర్శి నాగమల్ల సోమేశ్వర్, ఇమ్మడి దామోదర్, దొడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'పూలే' రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న అనిల్‌కుమార్



అవార్డు అందుకుంటున్న అనిల్‌కుమార్

తొర్రూరు: సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకొని పూలే ప్రజా సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో అందించిన రాష్ట్రస్థాయి అవార్డును డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనీల్ కుమార్ బుధవారం హైదరాబాద్‌లో అందుకున్నాడు. ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్లు చేతుల మీదిగా అవార్డును స్వీకరించాడు. అనంతరం అనీల్‌కుమార్ మాట్లాడుతూ తన సేవను గుర్తించి రాష్ట్రస్థాయిలో అవార్డు ఇవ్వడం ద్వారా మరింత భాద్యత పెరిగిందని, భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతానని హామీ ఇచ్చారు.

సబ్సిడీపై జింకు సల్ఫేట్

దేవరుప్పుల: మండల కేంద్రంలోని మన గ్రోమోర్ కేంద్రంలో సబ్సిడీపై జింకు సల్ఫేట్ సిద్ధంగా ఉందని మండల వ్యవసాయాధికారి ఎస్ కరుణాకర్ తెలిపారు. భూసారం పెంచేందుకు దోహదపడే జింకుసల్ఫేటు కావాలిన్న రైతులు తమ ఆధార్‌కార్డుతో వెళ్లాలని సూచించారు.

వెండితెర



తొర్రూరు సినిమాలు
వెంకటేశ్వర:ఖాకి – 8978044593
రామకృష్ణ:కేరాఫ్ సూర్య – 9440480076
అశ్విని: స్నేహమేరా జీవితం – 9848005216
పాలకుర్తి:తిరుమల పిక్చర్ ప్యాలెస్– పీఎస్వీ గరుడవేగ – 9676062114

మాదిగలపై కక్ష సాధింపును మానుకోవాలి



తొర్రూరులో దీక్ష చేస్తున్న నాయకులు

తొర్రూరు: మాదిగలపైన సీఎం కేసీఆర్ కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వేల్పుల రమేష్ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపట్టిన ఉపవాస దీక్షలకు సంఘీభావంగా మండలశాఖ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరాహార దీక్షలను బుధవారం చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరిస్తుంటేనే దళిత ఉప ముఖ్యమంత్రిగా ఉన్న కడియం శ్రీహరి దళితుల పక్షాన నిలబడకుండా దొరలకు వత్తాస్ పలుకుతూ వ్యవహరిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బచ్చలి వెంకన్న, సంకినేని శ్రీనివాస్, కొమ్ము వీరస్వామి, మాంకాళి జగన్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసీల్దార్ అబ్దుల్ హమీద్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ జాతీయ కార్యాలయం ముందు చేపట్టిన ఉపవాస దీక్షను ప్రభుత్వం భగ్నం చేయడాన్ని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక నాయకులు ఒక రోజు దీక్షను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సోమారపు వెంకన్న, వల్లూరి మధు, సోమశేఖర్, ఉపేందర్, నవీన్, మధు, ప్రశాంత్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణమాదిగ అరెస్టు అప్రజాస్వామికం

దేవరుప్పుల: ఏబీసీడీ వర్గీకరణ కోసం కార్యాలయంలో దీక్ష చేస్తున్న మందకృష్ణను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటిగంటి నర్సింహ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు సీఎంలు కేసీఆర్, చంద్రబాబు ఎస్సీలను నమ్మబలికి ఇప్పుడు ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ హయాంలోనే బడుగులకు న్యాయం

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే బడుగులకు న్యాయం చేకూరుతుందని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి ఉప్పలయ్య అన్నారు. బుధవారం ధర్మాపురం చౌరస్తాలో ఓ నిరుద్యోగి కిరాణం దుకాణంతోపాటు జంగా రాఘవరెడ్డి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పల సురేష్‌బాబు, డీసీసీ ప్రధాన కార్యదర్శి గండిపెల్లి యాకయ్య, నాయకులు దొపాటి రవి, నర్సయ్య,జాటోతు రామచంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు: డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని మాజీ పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు కొత్తపెల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ డివిజన్‌స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తొర్రూరులో ఉన్న డిగ్రీ కళాశాలకు మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు అజ్మీరా దేవేందర్, రాజు, మంజుల, నవీన్, స్వప్న పాల్గొన్నారు.

విద్యాసదస్సును జయప్రదం చేయాలి

దేవరుప్పుల: జనగామ జిల్లా కేంద్రంలో 6న కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో బీసీటీఏ ఆధ్వర్యంలో తలపెట్టిన జిల్లాస్థాయి విద్యాసదస్సును జయప్రదం చేయాలని ఎంఈఓ మేకల రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల విద్యావనరుల కేంద్రంలో బీసీటీఏ సదస్సు కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. సమావేశంలో అంబటి నగేష్, సోమనారాయణ,రామ్మూర్తి, అంజయ్య, వేణుగోపాల్,మహేశ్వరి,విజయ, రాణి తదితరులు పాల్గొన్నారు.

వంట గదులు నిర్మించరూ..



గుండాల: విద్యాభివృద్ధికి ప్రభుత్వం నిధులు వెచ్చిస్తున్నా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల వంట గదుల నిర్మాణాలు ఆదిలోనే ఆగి పోతున్నాయి. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో మూడేళ్ల క్రితం చేపట్టిన వంట గది కజ్జా లెవల్లో నిర్మాణం నిలిచి పోయింది. తద్వారా మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు ఆరు బయటనే వంట చేయాల్సిన దుస్థితి నెలకొంది.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

పెద్దవంగర: కార్యకర్తలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ముందుంటుందని మాజీ డీసీసీబీ చైర్మన్, పాలకుర్తి కాంగ్రెస్ నియోజక వర్గ సమన్వయ కర్త జంగా రాఘవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముస్కు ఉపేంద్ర కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల కుమారస్వామి, నాయకులు బానోతు సీతారాం నాయక్, తోటకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో బుధవారం మృతి చెందిన కత్తుల వెంకటేశ్వర్లు మృతదేహంపై డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనుముల మల్లారెడ్డి, రాపాక అశోక్, చారగొండ్ల సత్తయ్య, ఐలేష్ యాదవ్, భైరు భార్గవ్, విజయ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జంగా

క్యాలెండర్ల ఆవిష్కరణ



పాలకుర్తి టౌన్: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

తొర్రూరు: భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని గౌడ సంఘాల ప్రతినిధులను గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని పాపన్నగౌడ్ విగ్రహం వద్ద గౌడ సహకార పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ళపెల్లి రమేష్, మొగుళ్ళ రవీంద్రనాధ్, నాయకులు పెరుమాండ్ల రమేష్, యాకయ్య, దూలం శ్రీనివాస్, చక్రపాణి, జగన్నాధం, లింగన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో..

తొర్రూరు: డివిజన్ కేంద్రంలోని ఎరుకుల కాలనీలోని అంగన్వా సెంటర్‌లో కేకేకట్ చేసి, స్వీట్లు, పండ్లు పిల్లలు, గర్భిణి, బాలింతలకు పంపిణీ చేసి నూతన సంవత్సరాల వేడుకలను బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా సంధ్య, పిల్లలు, బాలింతలు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్‌లో..

పాలకుర్తి టౌన్: టీపీటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారి బి. రఘుజీ బుధవారం ఎంఆర్‌సీ ఆవరణలో ఆవిష్కరించారు. సమావేశంలో కార్యదర్శి శేషగిరిరావు, సలాం, సురేందర్, సర్దార్ పాల్గొన్నారు.

గుండాలలో..

గుండాల: టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిందం ప్రకాష్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు మందడి రామకృష్ణారెడ్డిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఇమ్మడి దశరథ, నాయకులు లింగస్వామి, రాంమల్లు, ఎంపీటీసీ సభ్యురాలు అన్నెపర్తి అనసూర్య, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి నర్సరీల ఏర్పాటు

దేవరుప్పుల: జాలైలో ప్రారంభమయ్యే హరితహారం కోసం ఉపాధి హామీ కింద విరివిగా నర్సరీల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని ఎంపీడీఓ వడ్డేపల్లి ఉమామహేశ్వర్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష జరిపారు. పర్యావరణ పరిరక్షణ, మహిళల ఆత్మగౌరవం కోసం మిగులు మరుగుదొడ్లు నిర్మించి ఓడీఎఫ్‌కు సహకరించాలన్నారు. సమావేశంలో ఈజీఎస్ మండల అధికారి కమ్మగాని శ్రీనివాస్‌గౌడ్, ఈటీఏ ఆర్పీ బాకీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న రమేష్‌రెడ్డి

గుండాల: రైతాంగానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద బుధవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండ రమేష్‌రెడ్డి , ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్, పశు గణాభివృద్ధి జిల్లా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, నాయకులు రాంమల్లు, యాదగిరి, అబ్బులు, భిక్షం, ప్రసాద్, పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి

గుండాల: గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు నాగారపు నీరయ్య (92) బుధవారం మృతి చెందాడు. అనంతారం మాజీ సర్పంచ్ ఆదిసాయిలు మృతుని పార్థీవ దేహానికి సీపీఐ కండువా కప్పి నివాళులర్పించారు. లక్ష్మీనర్సు తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ యూత్ మండల నూతన కమిటీ

పాలకుర్తి: ముదిరాజ్ మహాసభ మండల యూత్ విభాగం నూతన కమిటీని మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాష్ బుధవారం ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా తరాల చంద్రబాబు, ఉపాధ్యక్షులుగా రేగుల సోమేశ్వర్, నారబోయిన ప్రవీణ్, పిట్టల యాకన్న, పసుల వెంకటేష్, కార్యదర్శులుగా దానరి మధు, రమేష్, తదితర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెద్దవంగర: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్ బుధవారం జరిగిన సమావేశంలో కోరారు. రామచంద్రయ్యశర్మ, జెడ్పీటీసీ కమలాకర్, సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ లేక రైతుల అవస్థలు



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లులో బొజ్జన చెరువు కింద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసమై నెలలు గడుస్తున్నా ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. దాదాపు మూడు నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్‌వైర్‌ను దొంగిలించారు. ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 97053 46402

రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం

- విస్తరణ పనులను పట్టించుకోని అధికారులు
- రోడ్డు మధ్యలోనే స్తంభాలు
- ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

లింగాలఘణపురం: నెల్లుట్ల– బండ్లగూడెం డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలను పట్టించుకోకుండా పనులు చేయిస్తూ అసలు అటువైపు కన్నెత్తి చూడడంలేదు. నెల్లుట్ల నుంచి బండ్లగూడెం వరకు 7 కిలో మీటర్ల రోడ్డుకు రూ.8.20 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరయ్యింది. నిర్మాణంలో రోడ్డు మొత్తం 10 మీటర్ల పొడవు ఉండాలి. అందులో బీటీ 7 మీటర్లు, అవతల మీటరున్నర చొప్పున రెండు వైపుల సైడ్ బరమ్స్ కలిపి 3 మీటర్లు ఉండాలి. అందులో ఎలాంటి విద్యుత్ స్తంభాలు, ఇతర నిర్మాణాలు ఉంటే ఆర్ అండ్‌బీ అధికారులు క్లియర్ చేసి ఇస్తే కాంట్రాక్టర్ పనులు చేపట్టాలి. రోడ్డు మధ్య స్తంభం ఉండగానే రోడ్డు పనులు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఆర్‌అండ్‌బీ అధికారులు ట్రాన్స్‌కో శాఖకు రోడ్డుకు అడ్డంగా ఇన్ని స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని, వాటిని తొలగిస్తే అయ్యే ఖర్చుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని లేఖ ఇవ్వాల్సి ఉంటుంది. అప్పుడు ట్రాన్స్‌కో అధికారులు పరిశీలించి ఎంత ఖర్చు అవుతుందో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆర్ అండ్‌బీ అధికారులకు అందజేస్తారు. ఆర్‌అండ్‌బీ అధికారులు నిధులు మంజూరు చేస్తే ట్రాన్స్‌కో అధికారులు వాటిని తొలగించి నిబంధనల ప్రకారం రోడ్డుకు ఎంత దూరంలో ఉండాలో చూసి అక్కడ ఏర్పాటు చేస్తారు. దీంతో ఎవరికి ఇబ్బందిగా ఉండకుండా ఉంటుంది. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో కాంట్రాక్టర్ యథావిధిగా పనులు చేసుకుంటూ పోతున్నారు. రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలతో ప్రమాదం జరిగితే అప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారో అధికారులకే తెలియాలి.



తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదకరంగా ఉన్నవి తొలగించాలి

ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు, ఇతర నిర్మాణాలను తొలగించాలి. రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడు జరిగేవి కావు. పనులు జరుగుతున్నప్పుడే అధికారులు పట్టించుకోవాలి.

– రాగల్ల శ్రీహరి, లింగాలఘణపురం

ప్రతిపాదనలు పంపిస్తాం..

డబుల్ రోడ్డు విస్తరణ పనుల్లో నెల్లుట్ల– బండ్లగూడెం వరకు 25 నుంచి 30 స్తంభాలు రోడ్డులోనికి వస్తున్నాయి. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఉంది. ఆర్‌అండ్‌బీ అధికారులు లెటర్ ఇస్తే తాము ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపుతాం.

– మధు, ట్రాన్స్‌కో ఏఈ, లింగాలఘణపురం

పరిశీలించి లేఖ ఇస్తాం



రోడ్డుకు అడ్డంగా ఎన్ని స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వస్తున్నాయో చూసి పరిశీలించి ఆర్‌అండ్‌బీ నుంచి ట్రాన్స్‌కోకు లేఖ ఇస్తాం. నిధులు మంజూరైన అనంతరం విడుదల చేస్తాం.

– శంకరయ్య, ఆర్‌అండ్‌బీ డీఈ

న్యూస్ బాక్స్

'ప్రతాప్'కు పదవి రావడంపై సంబురాలు



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు, టీఆర్ఎస్ నేత రాజారపు ప్రతాప్‌కు రాష్ట్ర క్రిస్టియన్, ముస్లీం మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ పదవి రావడంపై టీఆర్ఎస్ నాయకులు, ప్రతాప్ అభిమానులు బుధవారం డివిజన్ కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. ముస్లీం మైనార్టీ జిల్లా నాయకుడు ఎండీ.జానీపాషా ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా, బస్టాండ్ వద్ద టీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచాలు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ జైహింద్‌రాజ్, టీఆర్ఎస్ నాయకులు కట్ట రఘుపాల్‌రెడ్డి, వాసవీక్లబ్ డిప్యూటీ గవర్నర్ రామక్రిష్ణ, చెవుల యాదగిరి, ఎండీ.జానీపాషా, లక్ష్మారెడ్డి,పాల్గొన్నారు.
చిల్పూరు: రాష్ట్ర క్రిష్టియన్, మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా రాజారపు ప్రతాప్‌కు పదవి రావడంతో మండలంలోని చిల్పూరులో బుధవారం గ్రామ సర్పంచ్ తోట రాజయ్య ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో నారగోని రాజు, పొన్నం శ్రీను, నారగోని శ్రీనివాస్, మాచర్ల ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలిగా రజిత

చిల్పూరు: టీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలిగా మండల కేంద్రానికి చెందిన నలిమెల రజితను నియమించినట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య బుధవారం ఒకప్రకటనలో తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఆటోలో ప్రసవం.. తల్లీ, బిడ్డ క్షేమం

ఏరియా ఆస్పత్రి ఆవరణలో కాన్పు

జనగామ: పురిటి నొప్పులతో బాధపడుతూ.. ఓ నిండు గర్భిణి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఆశ వర్కర్ల సమయస్ఫూర్తి.. ఆస్పత్రి సిబ్బంది స్పందించిన తీరుపై ప్రశంసల జల్లు కురుస్తుంది. లింగాలఘనపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన సుంచు సంధ్య రెండో కాన్పు కోసం ఆస్పత్రికి వచ్చేందుకు సిద్ధమయింది. ఇంతలోనే నొప్పులు అధికం కావడంతో భర్త భాష, అత్త, మామ బుచ్చమ్మ, మల్లమ్మ, ఆశాలు భాగ్యలక్ష్మి, విజయ, మంజులలు ఆటో తీసుకుని జనగామకు బయలు దేరారు. మార్గ మధ్యంలోకి రాగానే ప్రసూతి అయ్యే పరిస్థితి నెలకొనడంతో వేగంగా ఆస్పత్రికి చేరుకున్నారు. నొప్పులతో బాధపడుతున్న మహిళను ఆటోలో నుంచి ఆస్పత్రి లోనికి తీసుకు వెళ్లే పరిస్థితి లేక పోవడంతో అక్కడే కాన్పు చేశారు. ఆటోలో ఆ తల్లి.. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శిశువును ఇంటెన్సివ్ కేర్‌కు తరలించగా.. తల్లికి మెరుగైన వైద్య పరీక్షలు చేశారు. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉందని వైద్యులు చెప్పారు. మొదటి కాన్పు సమయంలో ఆపరేషన్ చేయగా.. రెండో సారి సుఖ ప్రసవం కావడంతో వైద్యులు మిరాకిల్‌గా పేర్కొంటున్నారు.



శిశువును ఆస్పత్రిలోకి తీసుకెళ్తున్న వైద్య సిబ్బంది

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు



రైతులకు పత్రాలు అందిస్తున్న సర్పంచ్ ప్రతాప్

స్టేషన్‌ఘన్‌పూర్: భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రెండో విడత గ్రామసభలు నిర్వహిస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఘన్‌పూర్ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండవ విడత భూప్రక్షాళన గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో 1030 సర్వే నంబర్లకు గాను 4,919 ఎకరాల వ్యవసాయభూమి ఉందన్నారు. గతంలో చేపట్టిన సర్వేకు సంబంధించిన వివరాలను నోటీసు బోర్డుపై ఉంచారని, ఏమైనా సమస్యలుంటే రైతులు సంప్రదించాలన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు జైహింద్‌రాజ్, ఉపేందర్, ఆర్ఐ ఇర్ఫాన్, వీఆర్‌ఓ రాజయ్య, వీఆర్‌ఏ సువార్త, ఈఓ బాబూరావు, రైతులు గట్టు మనోహర్, గట్టు రమేష్, కోటేశ్వర్, ఇల్లందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లు యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

చిల్పూరు: మండలంలోని రాజవరం శివారులో ఉన్న సిరి జిన్నింగ్ మిల్లు యజమానులు సీసీఐ అధికారులతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్నకూస కుమార్ ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లులో పేరుకే సీసీఐ కొనుగోళ్లు అని అక్కడ రైతులు తెచ్చిన పత్తికి ఏదో వంకలు పెడుతూ మిల్లు యాజమాన్యానికి అప్పగిస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. అధికారులు మిల్లును సందర్శించి రైతులకు జరుగుతున్న అన్యాయాలు తెలుసుకుని వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో కన్నె బోయిన రవి, దోమల సంపత్, శ్రీనివాస్, కుమార్, నాగరాజు, శ్రీకాంత్, గణేష్, సాయి, రవీందర్ పాల్గొన్నారు.



మన స్టేషన్ ఘన్‌పూర్
సాక్షి జనగామ
గురువారం | జనవరి | 4 | 2018

గ్యాస్ సమాచారం

రఘునాథపల్లి: భారత్ గ్యాస్ 03న బుక్ చేసుకున్న వినియోగదారులకు నవంబర్ 09న గ్రామీణ ప్రాంతాల వారికి 11వ తేదీన అందజేస్తారు. ఫోన్ : 08716 230884

జఫర్‌గఢ్: హెచ్‌పీ గ్యాస్ 03న బుక్ చేసుకున్న వినియోగదారులకు నవంబర్ 10న గ్రామీణ ప్రాంతాల వారికి 12న అందజేస్తారు. ఫోన్ : 08711 230337

8న మండల సమావేశం

రఘునాథపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో 8న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎండీ హసీం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన అధికారులు మండల సభకు ప్రగతి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. 8న ఉదయం 11 గంటలకు నిర్వహించే సర్వ సభ్య సమావేశానికి ప్రజా ప్రతినిదులు, అధికారులు సకాలంలో హాజరు కాగలరని ఆయన కోరారు.

రక్షణ చర్యలు చేపట్టాలి..



జఫర్‌గఢ్: మండలంలోని స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి జఫర్‌గఢ్ మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారిపై చేపట్టిన మిషన్ కాకతీయ నిర్మాణ పనులు ప్రమాదకరంగా మారాయి. శంకర్ తండా, టీబీతండా, సాగరం క్రాస్ రోడ్డు వద్ద మిషన్ కాకతీయ పైపులైన్ల కోసం రోడ్డు మధ్యలో తవ్వకం పనులు చేపట్టారు. వీటిని పూడ్చివేసినప్పటికీ వీటి వద్ద రక్షణ చర్యలు అంతంతమాత్రగానే చేపట్టడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించాలి.

రైతును రాజు చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని శివునిపల్లిలో ఉన్న వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రూ.3కోట్ల నిధులతో 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నూతనంగా నిర్మాణం చేపట్టిన గోదాంను ఎమ్మెల్యే రాజయ్య బుధవారం ప్రారంభించారు. అనంతరం రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు చేసిన హామీలకు అనుగుణంగా రైతులకు నీళ్లు, నిధులు, పెట్టుబడులు, సాగునీరు అందించేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా అన్నం బ్రహ్మారెడ్డి కృషి అభినందనీయమని, ఇతర చైర్మన్‌లకు ఆదర్శంగా ఉండేలా ఘన్‌పూర్ మార్కెట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. గత ఏడాది మార్కెట్‌కు రూ.1 కోటి 20లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది మరింత ఆదాయం వచ్చేలా కృషి చేస్తున్నారన్నారు. రైతుల అభ్యున్నతి కోసమే గ్రామ, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందని, వారు బాధ్యతగా పనిచేయాలన్నారు.

కుక్కలదాడిలో గొర్రెలు మృతి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండలో కుక్కలదాడిలో గ్రామానికి చెందిన పురమాని గట్టయ్యకు చెందిన 20 గొర్రెపిల్లలు మృతిచెందిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. వివరాలు.. బుధవారం సాయంత్రం తన కొట్టంలో గొర్రెపిల్లలను ఉంచి గట్టయ్య బయటకు వెళ్లాడు. ఈ సమయంలో ఊరకుక్కలు దాడి చేయడం జరిగిందని గట్టయ్య తెలిపాడు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం మండల అధ్యక్షుడు పురమాని రజాక్ యాదవ్ డిమాండ్ చేశారు.

మహిళా చైతన్యానికి ప్రతీక 'పూలే'



చిల్పూరు: సమావేశంలో పాల్గొన్న నాయకులు



రఘునాథపల్లి: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీమాస్ అధ్యక్షురాలు బాలమ్మ, తదితరులు



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న ఉమారాణి

చిల్పూరు: మహిళా చైతన్యానికి ప్రతీక సావిత్రిబాయి పూలే అని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్య వేదిక జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఏదునూరి వెంకట్రాజం, జిల్లా నాయకులు ఎన్నకూస కుమార్‌లు అన్నారు. మండలంలోని రాజవరం గ్రామంలో బుధవారం పూలే 187వ జయంతిని నిర్వహించారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, రమ. శ్రీదేవి, శిరీష, పద్మ, బాధవి, అరుణ, అనూరాధ, రవి, సంపత్ ఉన్నారు.

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు కరుణ, రజితలను సన్మానించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ మల్లికార్జున్, ఉపాధ్యాయులు శ్రీహరి, వేణు, గణేష్, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యాదగిరి, వెంకటరాజు, శ్రీహరి తదితరులు ఉన్నారు.

రఘునాథపల్లి: భారత దేశంలో స్త్రీ విద్య, మహిళల అభ్యున్నతికి పాటుపడిన సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలని టీమాస్ స్టీరింగ్ కమిటీ మండల అధ్యక్షురాలు ఎల్ల బాలమ్మ అన్నారు. కార్యక్రమంలో టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు పొదల నాగరాజు, కావటి యాదగిరి, తదితరులు ఉన్నారు.

జఫర్‌గఢ్: సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉప్పునూతల విజయ, అన్నెపు రజిత, రాపర్తి రజిత, రాపర్తి లక్ష్మి, గుండెబోయిన రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా విద్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు మంగు జయప్రకాశ్, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కోరుకోప్పుల రాజు, నీలకంఠంతో పాటు సంఘం బాధ్యులు, ఉపాధ్యాయునులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పాటుపడాలని ఘన్‌పూర్ ఏసీపీ వెంకటేశ్వరబాబు అన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు వంశీరాజు, అనంతపురం కమలేష్, పృథ్వీరాజ్, సుమన్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరందించడంలో ప్రభుత్వం విఫలం



నవాబుపేట రిజర్వాయర్ కాల్వ నిర్మాణ పనులు చూపిస్తున్న టీడీపీ నాయకులు

లింగాలఘణపురం: టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు కేవలం ప్రచార ఆర్భాటాలు, ఎన్నికల ఎత్తుగడలేనని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గట్టు ప్రసాద్ బాబు విమర్శించారు. బుధవారం మండలంలోని నవాబుపేట రిజర్వాయర్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన అక్కడే విలేకరులతో మాట్లాడారు. నవాబుపేట రిజర్వాయర్ ఇప్పటికే అసంపూర్తిగా పనులు చేస్తూ అప్పుడే మంత్రి హరీశ్‌రావు ప్రారంభోత్సవం చేశారని, 45వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన నాయకులు ఎన్ని చెరువులు నింపారో, ఎన్ని ఎకరాలకు సాగునీరందించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంకా భూసేకరణ పూర్తి కాలేదని, కాల్వ నిర్మాణాలు ఎక్కడివక్కడే ఉన్నాయన్నారు. సాగునీరు అందించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆయన వెంట టీడీపీ బీసీసెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు నీలం భిక్షపతి, నాయకులు రవి, సురేష్, కీర్తి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలి



దీక్షలో మాట్లాడుతున్న మల్లేష్‌మాదిగ

రఘునాథపల్లి: నియంతలా వ్యవహరిస్తోన్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నయా ఖాశిం రజ్వికి పట్టిన గతే పడుతుందని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో దీక్ష చేస్తున్న మంద కృష్ణమాదిగను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కృష్ణమాదిగను విడుదల చేయాలని చేపట్టిన అర్ధనగ్న దీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కుమార్, జేరిపోతుల సుదాకర్, కృష్ణ, రాంనర్సయ్య, దేవదానం, పాల్గొన్నారు.

సంకల్ప సభను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్: జనగామ జిల్లా కేంద్రంలో 7న నిర్వహించనున్న పద్మశాలి రాజ్యాధికార సంకల్ప మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పద్మశాలీలు కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు పుట్ట రాములు, నాయకులు అంజయ్య, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం : ఓటర్ నమోదు

గంగాభవానీ, తహసీల్దార్



చిల్పూరు: కొత్త ఓటరు నమోదుకు ఇంకా అవకాశం ఉందని అందుకు రమోదు చేయించుకునే వారు ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలని చిల్పూరు తహసీల్దార్ గంగాభవానీ సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: మండలంలో ఓటరు నమోదు ఏవిధంగా జరిగింది?

జవాబు: మండలంలో ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతంగా జరిగింది.

ప్రశ్న: మండలంలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి?

జవాబు: మండలంలో 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

ప్రశ్న: నూతనంగా ఓటరుగా నమోదు కావాలంటే ఫారం ఏది నింపాలి?

జవాబు: నూతన ఓటరుకు ఫారం– 6 నింపాలి.

ప్రశ్న: ఓటరు లిస్టులో మార్పుల కోసం?

జవాబు: ఓటరు లిస్టులో మార్పుల కోసం ఫారాలు 7, 7ఏ,8, 8ఏలను నింపాలి.